ANDHRA JYOTI Vijayawada, Regd. No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్. నార్ల వెంకటేశ్వరరావు

Telephone 1343

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు	పై	పోస్టుద్వారా రు	పై
ఒక మాసానికి	3	25	3	75
మూడు మాసాలకు	9	50	11	25
ఆరు మాసాలకు	19	00	22	50
సంవత్సరానికి	38	00	45	00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో బా నెం 334 విజయవాడ 2

మక్షిక సంహార సంఘం

కరాచీ, ఏప్రిల్ 4—పాకిస్తాన్‌లో ఇప్పుడు వున్న సంఘాలు చాలక, ఈగలను చంపే సంఘాన్ని ఏర్పాటుచేశారు. దాని పేరు "మఖీ మార్ సొసైటీ". ఎక్కువ ఈగలను చంపినవారికి ఇది బహుమతులు నిస్తుంది. పదకొండు వేల ఈగలను చంపిన ఒక లాహోర్ కాలేజీ విద్యార్థికి రెండున్నర రూపాయల బహుమతి ముట్టింది.

సంపుటి 6 :: సంచిక 271 | విజయవాడ, ఏప్రిల్ 5, 1966 మంగళవారం | 6 పేజీలు :: 10 పైసలు

"అక్రమంగా కాశ్మీర్‌లో ఎవరైనా ప్రవేశిస్తే కాల్చివేస్తాం"

ప్రభుత్వ విధానంలో ఎట్టిమార్పు లేదని లోకసభలో విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ స్పష్టీకరణ

భద్రతాదళాల అప్రమత్తతవల్ల ఇటీవల విద్రోహచర్యలు లేవని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

యుద్ధవిరమణ రేఖనిదాటి ఎవరైనా అక్రమంగా జమ్మూ-కాశ్మీర్‌లో ప్రవేశిస్తే వారిని కాల్చివేయాలన్న ఉత్తర్వు ఇంకా అమలులోనే వున్నదని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

పాకిస్తాన్ దురాక్రమణదారులను జమ్మూ-కాశ్మీర్ నుంచి పంపివేయడం పై వచ్చిన ప్రశ్నలకు శ్రీ స్వర్ణసింగ్ సమాధానమిస్తూ అక్రమంగా మన భూభాగంలో ప్రవేశించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్న విధానంలో ఎట్టి మార్పు లేదన్నారు.

ఇండియా - పాకిస్తాన్ సంప్రదాయకు ముందు కాశ్మీర్‌లో అక్రమంగా ప్రవేశించిన నాలుగైదు వేలమంది పాకిస్తానీయులను పాకిస్తాన్ ఉపసంహరించుకొన్నదని ఆయన చెప్పారు.

ఇక కొద్దిమంది మాత్రమే మిగిలి వున్నారని వారు అడవులలో దాక్కొన్నారని ఆయన చెప్పారు.

స్వదేశానికి తిరిగిరావలసిందిగా ఈ దురాక్రమణదారులకు పాకిస్తాన్‌నుంచి వచ్చిన సందేశం భారతప్రభుత్వానికి దొరకినదని స్వర్ణసింగ్ అన్నారు.

ఇంకా చాలామంది పాకిస్తానీయులు అక్రమంగా కాశ్మీర్‌లో ప్రవేశిస్తున్న సంగతి మీ మంత్రికి తెలుసా? అని శ్రీ డి. సి. శర్మ అడిగాడు.

శ్రీ స్వర్ణసింగ్ సమాధానమిస్తూ మన భద్రతాదళాలు అప్రమత్తంగావున్న కారణంగా కొన్ని నెలలుగా కాశ్మీర్‌లో విద్రోహచర్యలు జరగడం లేదన్నారు.

భద్రతాదళాలవారు కఠినంగా వ్యవహరించడంవల్లను, అక్కడి ప్రజలు ఈ దళాలతో సహకరిస్తున్నందునను ఈ దురాక్రమణదారులు తప్పనిసరిగా ఉపసంహరించుకొంటున్నారన్నారు.

ఫ్లయింగ్ సాసర్‌ను చూచిన బాలుని విచిత్ర గాథ

హామిల్టన్, ఏప్రిల్ 4— తానొక ఫ్లయింగ్ సాసర్‌ను చూచి, స్పృశించి పట్టు నిన్న ఇక్కడ పదమూడేళ్ళ బాలుడు చెప్పాడు.

తనకు కిందటి గురువారం రాత్రి ఇక్కడికి సమీపానగల ఒక చేనులో రెండు "సాసర్లు" కనిపించాయని ఒక్కొక్కటి సుమారు రెండు మీటర్ల 50 పొడవు, ఒక మీటర్ 20 వెడల్పు ఒక మీటర్ ఎత్తు వున్నదని, అవి నీలం, ఆకుపచ్చ దీపాలు కలిగి వున్నాయని ఆ బాలుడు చార్లెస్ నోజెస్ తెలియజేశాడు.

ఆ సాసర్లలో ఒక దాన్ని తాను అంటుకొనగా తీవ్రమైన విద్యుదాఘాతం తగిలిందని, తన చేతిమీద ఇప్పటికీ ఏడు సెంటీమీటర్ల బారున గాయం కలదని అతడు తెలిపాడు.

పోలీసులు ఈ బాలుని విచిత్ర గాథను విని, అతనిని పరిశీలించారు.

అదే ప్రాంతంలో అంతకుక్రితం రోజు రాత్రి తమకు కూడా రెండు ఎగిరే వస్తువులు కనిపించాయని మరి ఇద్దరు బాలురు అన్నారు.

న్యూయార్క్ గవర్నర్ నెల్సన్ రాక్‌ఫెల్లర్ ప్రధాని ఇందిరాగాంధితో సంభాషిస్తున్నప్పటి చిత్రం —(రేడియో ఫోటో)

కాలేజి అధ్యాపకుల జీతాల హెచ్చింపు

కమిషన్ సూచనకు కేంద్రం ఆమోదం

రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక సహాయాన్ని మంజూరు చేయగలమని శ్రీ చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

విశ్వవిద్యాలయాలలో, కళాశాలలలో అధ్యాపకుల జీతాలను పెంచడానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చేసిన సిఫారసులను అమలుపరచే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ప్రత్యేక సహాయాన్ని మంజూరుచేయగలదని నేడు లోకసభలో విద్యా మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ప్రకటించారు.

విశ్వవిద్యాలయ అధ్యాపకుల జీతాల సవరణ విషయమై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చేసిన సూచనలను భారతప్రభుత్వం ఆమోదించిందని మంత్రి శ్రీ చాగ్లా వెల్లడించగానే సభ్యులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

శ్రీ చాగ్లా ఈ క్రింది ప్రకటన చేశారు:

"యూనివర్సిటీ, కాలేజి అధ్యాపకులకు వేతనాలను పెంచవలసిందిగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చేసిన సూచనలను ఆమోదించడానికి ప్రభుత్వం నిర్ణయించినదని ప్రకటించడానికి నేను హర్షిస్తున్నాను. ఈ సిఫారసులను 1966 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమలుజరిపే నిమిత్తం రాష్ట్రప్రభుత్వాలకు ప్రత్యేక సహాయాన్ని అందజేయడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది. కేంద్రం ఈ సహాయాన్ని అయిదేళ్ళపాటు అందజేస్తుంది. యూనివర్సిటీ ఉపాధ్యాయుల విషయంలో కేంద్రం సహాయం గత రెండు ప్రణాళికలవలెనే అందే అదనపు వ్యయంలో 80 శాతం ఇవ్వడం జరుగుతుంది. ఇదేపథకాన్ని కాలేజి అధ్యాపకులకు కూడా విస్తరింపచేయడం జరుగుతుంది.

"గతంలో కేంద్ర సహాయం పురుషుల కాలేజీలకు 50 శాతం, మహిళా కళాశాలలకు 75 శాతం ఇవ్వడం జరిగింది.

"కాలేజి అధ్యాపకుల విషయంలో కేంద్రంనుంచి వచ్చేసహాయం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్కేళ్ళను ప్రభుత్వం, ప్రయివేట్ సంస్థలు నిర్వహిస్తున్న అనుబంధ కళాశాలలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వాలు వర్తింపచేయడానికి అవకాశం కల్పిస్తుంది."

హెచ్చింపచేసిన వేతనాలను అమలు జరపడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రేపటరకే ఆమోదించినదని శ్రీ చాగ్లా అన్నారు.

హెచ్. యఫ్-24 విమానాల ఉత్పత్తి పెంపుదల సమస్య

శ్రీ చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4— రక్షణ మంత్రి శ్రీ చవాన్ నేడు లోకసభలో మాట్లాడుతూ హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ లిమిటెడ్‌లో హెచ్. ఎఫ్. 24 విమానాల ఉత్పత్తిని అధికం చేయడానికి కావలసిన యంత్రసామగ్రిని అందజేసే విషయంపై అమెరికా అధికారులతో చర్చలు తిరిగి ప్రారంభంకాగలవని తెలియజేశారు. ఇంతకుముందు ఈ సంబంధమైన కొన్ని చర్చలు జరిగాయి.

శ్రీ ఇంద్ర జిత్‌గుప్త ప్రశ్నకు సమాధానంగా హెచ్. ఎఫ్-24 మొదటి బ్యాచ్ ఉత్పత్తి శీఘ్రంగా జరుగుతున్నదని శ్రీ చవాన్ అన్నారు. హెచ్-ఎఫ్-24 కొద్ది సమూల మార్పులతో బెంగుళూరు హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ లిమిటెడ్‌లో ఉత్పత్తి జరగడానికి సిద్ధంగా వున్నదని మంత్రి తెలియజేశారు.

శ్రీయశపాల్‌సింగ్ ప్రశ్నకు సమాధానంగా అమెరికా పాకిస్తాన్‌కు మారణాయుధాలను అందజేయలేదని అమెరికా అధికారి ఇండియాకు తెలియజేసినట్టు శ్రీ చవాన్ తెలియజేశారు.

రాజ్యసభలో శ్రీ డి. దెంగారీ ప్రశ్నకు సమాధానంగా రవాణా పౌర విమానయాన సహాయమంత్రి శ్రీ వి. యం. పూనాచా నాల్వ ప్రణాళికా కాలంలో వాయవ్య భారతదేశంలో వాతావరణ పరిశోధక రాకెట్ ప్రయోగ కేంద్రం నెలకొల్పబడుతుందని తెలియజేశారు. అయితే అది అచ్చితంగా ఎక్కడ నెలకొల్పేది నిపుణులచేత నిర్ణయించబడుతుందని ఆయన అన్నారు. ఈ పథకానికి సంబంధించిన నివేదికలు పూర్తి కాలేదని అయితే 30 నుంచి 32 లక్షల రూపాయల వరకు దీనికి వ్యయం కాగలదని అంచనా వేసినట్టు ఆయన చెప్పారు.

'దేశంలో ఏ ప్రాంతంలో ఆకలిచావులు లేవు'

రాజ్యసభలో ఆహార, వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ గోవిందమీనన్ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

దేశంలో ఏ ప్రాంతంలోను ఆకలిచావులు సంభవించినట్టు వార్తలు రాలేదని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఆకలి చావులను గురించి వివిధ రాష్ట్రాలు జమనివారణకు కేటాయించవలసిన లక్ష చెందిన సభ్యులు, ముఖ్యంగా మైసూరు, ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలవారు ప్రశ్నించారు.

వారికి శ్రీ గోవిందమీనన్ సమాధానమిస్తూ దేశంలో నియ్యం కొరత తక్కువగా వున్నా రాష్ట్రప్రభుత్వాలు కోరినమేరకు అన్ని రాష్ట్రాలకు గోధుమ సరఫరా అవుతున్నదన్నారు.

మిగలు రాష్ట్రమైన ఒరిస్సాలో పెద్దఎత్తున ఆకలి చావులు సంభవించాయా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ ఆ వార్తలను ఒరిస్సా ప్రభుత్వం దర్యాప్తు చేసినదని, అవి ఆకలి చావులు కావని ధృవపరచినదని అన్నారు.

శ్రీ మహావీర్ దాస్ ప్రశ్నకు శ్రీ గోవిందమీనన్ సమాధానమిస్తూ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాజస్థాన్, ఒరిస్సా, మైసూరు, ఆంధ్రప్రదేశ్, పంజాబు రాష్ట్రాలలో దుర్భిక్ష పరిస్థితి లేర్పడినట్టు కేంద్రానికి తెలుపబడినదని, ఈ పరిస్థితులను పరిశీలించడానికి అధికారుల బృందాలను పంపడం జరిగినదని అన్నారు.

దుర్భిక్ష ప్రాంతాలలో చాలా సహాయ కార్యక్రమాలు ప్రారంభించబడినవని, నగదు రూపంలోను, వస్తురూపంలోను కూడా సీతనాలు యిస్తున్నదని అన్నారు.

రేషన్‌లు కూడా కొనుక్కొన లేని పేదవారికి ఉచితంగా ఆహార ధాన్యాలు లభించేస్తున్నట్టు చెప్పారు.

శ్రీ తె. దామోదరన్ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఇండియాలో పోషకాహార లోపంవల్ల ఎంతమంది ప్రజలు బాధపడుతున్నారో ప్రభుత్వానికి తెలియదన్నారు. ఆ అంకెలను సేకరించలేదని ఆయన చెప్పారు.

మైసూరు, ఉత్తరప్రదేశ్‌లలో ఆకలి చావులు సంభవించినవన్న ఆరోపణను శ్రీ మీనన్ ఖండించారు.

కుమారి పేరినాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ కర్నూలు జిల్లాలోని కొన్ని గ్రామాలలో నీటికొరత, ఆహారం కొరత వుందే సమయంలో అర్థిక కమిషన్ సిఫారసుల ప్రకారం 75 లక్షల నిధిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తప్పక వినియోగించగలదన్నారు.

శ్రీమతి గాంధి తాష్కెంట్ సందర్శన

మాస్కో, ఏప్రిల్ 4— భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న అమెరికానుంచి మాస్కో మీదుగా స్వదేశానికి తిరిగి వస్తూ కొద్దిసేపు తాష్కెంట్‌లో ఆగగా ఆమెకు స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటం ఒకటి బహూకరించబడింది. ఈ చిత్రపటం నిల్చుమీద అల్లికతో కూడి ఆకర్షణీయంగా వుంది.

ఆమె నిన్న ఉజ్బెక్‌స్తాన్ ప్రభుత్వం అతిథిగా వున్నారు.

గత జనవరిలో స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రి తాష్కెంట్‌ను సందర్శించినప్పుడు ఇక్కడి ప్రజలు, ఉజ్బెక్ ప్రభుత్వం ఆయనకు అంద చేసిన ఆతిథ్యానికి శ్రీమతి గాంధి కృతజ్ఞత తెలిపారు.

తాష్కెంట్ విమానాశ్రయంవద్ద భారత ప్రధానికి ఉజ్బెక్ ప్రభుత్వ మంత్రివర్గం ఉపాధ్యక్షుడు, విదేశాంగమంత్రి సర్వార్ అజీమోవ్ తదితర నాయకులు స్వాగతమిచ్చారు.

ఆమె గౌరవార్థం విమానాశ్రయంవద్ద ఉజ్బెక్ ప్రభుత్వం విందు ఏర్పాటు చేసింది.

ఆమెను సోవియెట్ యూనియన్ స్నేహితురాలిగా ఉజ్బెక్ నాయకులు పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి కృతజ్ఞత తెలుపుతూ ఇండియా, రష్యాల మధ్య స్నేహసంబంధాలపట్ల సంతృప్తిని వ్యక్తపరచారు.

విందు అనంతరం శ్రీమతి గాంధి తాష్కెంట్ నుంచి న్యూఢిల్లీకి బయలుదేరారు.

చంద్రగోళానికి తొలి కృత్రిమ ఉపగ్రహం

రష్యా ధ్రువీకరణ

మాస్కో, ఏప్రిల్ 4—లూనా-10 రాకెట్ చంద్రమండలం కక్ష్యలో విజయవంతంగా ప్రవేశించినట్టు నేడిక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

ఈ కొత్త రాకెట్ చంద్రగోళం చుట్టూ పరిభ్రమించే తొలి కృత్రిమ ఉపగ్రహం కాగలిగిందని ఈ ప్రకటన వివరిస్తున్నది.

రష్యా ఈ ఉపగ్రహాన్ని శాస్త్రీయ పరికరాలతో కిందటి బుధవారంనాడు ప్రయోగించింది.

క్రెమ్లిన్‌లో జరుగుతున్న కమ్యూనిస్టు పార్టీ 23 వ మహాసభలో పాల్గొంటున్న అయిదు వేలమంది ప్రతినిధులకు ఈనూతన రోదసీ విజయాన్ని గురించి నేటి ఉదయం అధికారపూర్వకంగా తెలియపరచారు.

లూనా-10 మూడుగంటల కొకసారి వంతున చంద్రమండలంచుట్టూ ప్రదక్షిణాలు జరుపుతున్నది. అది తన పరిభ్రమణంలో చంద్రమండలానికి ఇంచుమించు 217 మైళ్ళ దూరంలోకి వెడుతున్నది.

చంద్రగోళ సమీప రోదసిని పరిశోధించడానికి ఉద్దేశించిన శాస్త్రీయ పరికరాలు లూనా-10 ఉపగ్రహంలో వున్నాయని "టాస్" తెలియజేసింది.

లూనా-10 తాను సేకరించిన భోగట్టాను టెలిమెట్రిక్ పద్ధతిద్వారా భూమికి పంపుతున్నదని ఆ సంస్థ పేర్కొంది.

లూనా - 10 ఉపగ్రహాన్ని చంద్రమండలం కక్ష్యలో ప్రవేశపెట్టడం ద్వారా రష్యా మరొక మహత్తర రోదసీ విజయాన్ని సాధించింది.

సోవియెట్ యూనియన్ 1957లో మొదటి కృత్రిమ ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

దుర్భిక్ష ప్రాంతాలలో బావులత్రవ్వకంపనులు

అదనపు నిధులను కేటాయించవలసిందిగా రాయలసీమ శాసన సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 4—

దుర్భిక్ష ప్రాంతాలలో మంచినీటి బావులను లోతుచేసే కార్యక్రమానికి ఎక్కువ నిధులను కేటాయించవలసిందిగా రాయలసీమకు చెందిన శాసనసభ్యులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షతన నేడు సమావేశమైన వల్లరేగడి భూములలోను, మెట్ట గ్రామాలలోను బావులలో నీరు ఇంకిపోయినందని, అందువల్ల నీటిని తీసుకుని వెళ్ళే కాలువలు ఎక్కువగా సరఫరా చేయాలి, సక్రమంగా నీటి పంపిణీకి ఒక కమిటీని నియమించాలని వారు కోరారు.

బావుల త్రవ్వకం కార్యక్రమాల అమలుకు అవసరమైన సాంకేతిక నిబ్బందికి శిక్షణా కేంద్రాలను ప్రారంభించాలని కూడా ఈ సమావేశం కోరింది.

ఆలూరు, ఉరవకొండ మంచినీటి సరఫరా పథకాలు

సాంకేతికంగా చాలాకాలంక్రితం అనుమతించబడిన ఆలూరు, ఉరవకొండ మంచినీటి సరఫరా పథకాలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని వారు అర్థించారు.

ఉదాహరణగా ఆలూరు, సబ్సిడీ పథకం క్రింద సమితులకు ఇస్తున్న రెండువేల రూపాయల సబ్సిడీ మొత్తాన్ని బావుల త్రవ్వకం కార్యక్రమాన్ని త్వరితం చేయడానికి వెంటనే సమితులకు అప్పగించాలని వారు అభ్యర్థించారు.

కలెక్టర్లు సూచించిన విధంగా తగినన్ని ఆహార పదార్థాలను అన్ని గ్రామాలను సరఫరా చేయాలని కూడా వారుకోరారు.

ఆహారధాన్యాలకు ఆహార వాణిజ్య సంస్థ సకాలంలో రవాణా చేయలేకపోతున్నందువల్ల అవసరమైన చర్యలను తీసుకొనవలసిందిగా ఆహార వాణిజ్య సంస్థను ప్రభుత్వం

(మిగతా 4 వ పేజీలో)

మాచ్ ఖండ్ విద్యుచ్ఛక్తి పరిస్థితి

విశాఖపట్నం, ఏప్రిల్ 4— మాచ్ ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్ట్‌లో వున్న ఆరు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యంత్రాలలోన రెండు యంత్రాలు పూర్తిగా పనిచేస్తున్నాయి. మూడో యంత్రం రద్దీగా ఉండే సమయంలో కొన్ని గంటలపాటు పని చేస్తున్నది. ఇక్కడ ఉన్న నీరు 40 రోజులకు సరిపోతుందని అంచనా వేస్తున్నారు. అయితే అప్పుడు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పూర్తిగా ఆగిపోతుంది. ఈ పరిస్థితిని నివారించడానికి సుమారు ఈ నీరు 80 రోజుల వరకు వచ్చేటట్టు చేయడానికి రెండుయంత్రాలే పని చేయడం జరుగుతున్నది.

లోకసభకు ప్రధాని హాజరు

సభ్యుల హర్షధ్వానాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4— ఇటీవల విదేశాలలో పర్యటించి వచ్చిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో ప్రవేశించగానే సభ్యులు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

లోకంతీరు

"విద్యుచ్ఛక్తి కొరత. ఎక్కువగా వాడకండి!"

కోరం నిబంధనలు సవరిస్తూ ప్రత్యేక బిల్లు

త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు లోకసభలో మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

పార్లమెంటు ఉభయ సభలలోను సభాకార్యక్రమాల నిర్వహణకు రాజ్యాంగబద్ధంగా అవసరమైన కోరం నిబంధనలను సవరిస్తూ, ప్రభుత్వం ప్రత్యేకమైన బిల్లును ప్రవేశపెట్టడానికి సంకల్పించినదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు లోకసభలో ప్రకటించారు.

1966-67 సంవత్సరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ సిన్హా పై విధంగా చెప్పారు.

కోరం లేక లోకసభ కొన్ని సందర్భాల్లో వాయిదా పడడం జరిగిందని, కోరం బిల్లులను 15 నుంచి 20 నిముషాల వరకు మోగించిన రోజులు కూడా కలవని కాని ప్రపంచంలో ఏ పార్లమెంటు కూడా ఈ దుస్థితినుంచి బయటపడలేదని ఆయన అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

బస్తర్ పరిస్థితి

7వ తేదీన లోకసభ చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4— మధ్యప్రదేశ్‌లోని బస్తర్‌లో ఇటీవల జరిగిన సంఘటనలపై రేపు నెల ఏడవ తేదీన లోకసభ చర్చ జరపబడలదని సభా నాయకుడు శ్రీ సత్యనారాయణసిన్హా నేడు ప్రకటించారు.

జాన్సన్ ఇండియా సందర్శన

వాషింగ్టన్, ఏప్రిల్ 4— పరిస్థితులు అనుకూలించినపుడు ప్రెసిడెంట్ జాన్సన్ ఇండియాను సందర్శించవచ్చునని వైట్ హౌస్ ప్రతినిధి ఒకరు నిన్నరాత్రి చెప్పారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి న్యూఢిల్లీ వెళ్ళాక ఇండియా సందర్శించాలన్న తన ఆహ్వానాన్ని జాన్సన్ ఆమోదించినట్టు చేసిన ప్రకటన గురించిన ప్రశ్నకు అమెరికా అధ్యక్షుని పత్రికా కార్యదర్శి బిల్ మోయర్స్ సమాధానమిస్తూ సంయుక్త ప్రకటనను ఉదహరించారు.

శ్రీమతి గాంధి ప్రెసిడెంట్ జాన్సన్‌ను ఇండియాకు ఆహ్వానించినట్టు, పరిస్థితులు అనుకూలించినపుడు తప్పకుండా ఇండియా సందర్శించాలని తాను ఆశిస్తున్నట్టు జాన్సన్ తెలిపినట్టు ఆ సంయుక్తప్రకటనలో వుంది.

ఇంతకుమించి ఈ పర్యటనకు నిర్దిష్టమైన కార్యక్రమ మేదీ లేదని మోయర్స్ అన్నారు.

న్యూఢిల్లీ ఏప్రిల్ 4 —రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ లక్నోలో ఒకరోజు గడిపిన తర్వాత నిన్న తిరిగి రాజధానికి వచ్చారు.

విదేశ పర్యటనపై పార్లమెంటులో నేడు

శ్రీమతి ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4— తన విదేశ పర్యటనపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపు సాయంత్రం పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తారు.

రాజ్యసభ సభ్యుని మృతి

బొంబాయి, ఏప్రిల్ 4— రాజ్య సభలో పి. యస్. పి. సభ్యుడు శ్రీ ఫర్‌దున్‌హక్ అన్సారీ నేడిక్కడ ఆస్పత్రిలో మృతి చెందాడు.

1966 ఏప్రిల్ 5 మంగళవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
చైత్ర పూర్ణిమ
పూర్ణిమ : సా॥ 4.43 హస్త : రా॥ 7.10
రేవతర్జ్యం : ఉ॥ 6.32 వరకు
రా॥ 2.30 నుంచి 3.53 ..

1966 ఏప్రిల్ 6 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
చైత్ర బహుళ పాడ్యమి
పాడ్యమి : పు॥ 1.49 చిత్త : సా॥ 5.05
వర్జ్యం : రా॥ 10.19 నుంచి 11.49 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

జయప్రదమైన పర్యటన

ప్రెసిడెంట్ జాన్సన్ ఆహ్వానంపై ప్రధానంగా అమెరికా పర్యటనకే బయలుదేరినా, శ్రీమతి ఇందిరాగాంధి తమ ప్రయాణ సందర్భంలో ఫ్రాన్సు, బ్రిటన్, రష్యాలనుకూడా సందర్శించారు; ఆయా దేశాల నాయకులతో చర్చలు జరిపారు. నిర్మొగమాటంగా, స్నేహపూర్వకంగా జరిగిన ఈ సంభాషణలు ఇండియా ప్రతిష్ఠను పెంపొందించడమే కాక, ఆయా దేశాలతో సంబంధాలను మరింత పటిష్ఠం చేసిన వనడంలో సందేహం లేదు.

ముఖ్యంగా అమెరికన్ నాయకులతో ప్రధాని శ్రీమతి ఇందిర చర్చల ఫలితంగా, ఇటీవలి కాలంలో ఉభయదేశాలమధ్య పొడచూపిన అపోహలు చాలవరకు తగ్గినవనే చెప్పాలి. ప్రపంచ రాజకీయ సమస్యలపై ఉభయులకు ఏకీభావం కుదురని మాట నిజమే. కాని, ఉభయ దేశాలకు సంబంధించిన పెక్కు అంశాలపై అంగీకారం కుదిరి సత్ఫలితా లిచ్చింది. ఇండియాలో ఈ యేడాది తీవ్రంగా సంభవించిన ఆహారం కొరతను తీర్చడానికి చేయగలిగినదంతా చేయగలమని ప్రెసిడెంట్ జాన్సన్ వాగ్దానం చేశారు; ఈ వాగ్దానాన్ని నెరవేర్చడానికి తక్షణ చర్యలు గైకొన్నారు; అంతేకాదు; ఈ మహోద్యమంలో తమతో సహకరించవలసిందిగా ఇతర దేశాలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆర్థికరంగంలో దీర్ఘకాలిక సహాయానికి సయితం ఆయన తమ సంసిద్ధత వ్యక్తంచేశారు. ఇండియా ఈ విధంగా విదేశ సహాయాన్ని కోరడం ఆహార, ఆర్థిక రంగాలలో సాధ్యమైనంత స్వల్పకాలంలో స్వయం సమృద్ధిని సాధించడానికేనన్న విషయాన్ని అమెరికన్‌లకు తెలియజెప్పడంలో భారత ప్రధాని ఘనవిజయం సాధించారు.

తరువాత పేర్కొనదగినది పారిస్‌లో ప్రెసిడెంట్ డిగోల్‌తో ప్రధాని చర్చల ఫలితంగా ఇండియా ఆర్థికాభివృద్ధిపట్ల ఫ్రాన్సు ప్రదర్శించిన ఆసక్తి. మద్రాసువద్ద అణు విద్యుత్ కర్మాగారానికి ఫ్రాన్సు సహాయాన్ని వాగ్దానం చేయడం జరిగింది. ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో కూడా ఉభయ దేశాల మధ్య ఇంకా సన్నిహిత సంబంధాలు ఇకపై నెలకొనగలవని ఆశించవచ్చు.

ఇండియా, బ్రిటన్‌లమధ్య న్యాయంగా ఇప్పటికంటె స్నేహపూర్వక సంబంధాలుండాలి. అయినా, ఇండో-పాక్ వివాదాల విషయంలో బ్రిటన్ అనుసరిస్తున్న పాక్షిక వైఖరి కారణంగా ఇది సాధ్యపడలేదు. ప్రధాని శ్రీమతి ఇందిరతో సంభాషణల సందర్భంలో ప్రధాని విల్సన్ ఇటీవలి ఇండో-పాక్ సంఘర్షణ సమయంలో తాము అనుసరించిన వైఖరికి కారణాలను విశదం చేశారట. అయితే ఈ విశదీకరణవల్ల ఉభయదేశాల సంబంధాలలో కొత్తగావచ్చే మార్పేమీ వుండకపోవచ్చు. పోతే ఇండియాకు లక్షణప్రాతిపదికపై చేయవలసిన ఆర్థిక సహాయాన్ని తాము పరిశీలిస్తున్నట్టు ప్రధాని విల్సన్ ప్రకటించారు. ఈ ప్రకటన ఆచరణలో ఏ విధమైన రూపు దాల్చుతుందో చూడాలి.

ఇండియా, రష్యాలమధ్య సంబంధాలు ఇదివరలో ఎన్నడూ లేనంత సన్నిహితంగా వున్నాయి. ఆర్థికరంగంలో అతి సన్నిహిత సహకారం కొనసాగుతున్నది. రాజకీయ రంగంలో సయితం ఇండో-పాక్ విభేదాల పరిష్కారానికి రష్యా చేసిన దోహదం ప్రశంసా పాత్రమైంది. అయితే తన కృషికి భంగకరంగా, తాను సాధించిన తాష్కెంట్ ప్రకటనకు విరుద్ధంగా పాకిస్తాన్ ప్రవర్తించడం రష్యాకు మనస్తాపం కలిగిస్తూనే వుండాలి. ఈ సందర్భంలో ఇండియాపట్ల ఎట్టి సందేహాలకు తావు లేకుండా మన దృక్పథాన్ని శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాని కోసిగిన్‌కు వివరించడం జరిగింది. దీని ఫలితంగా తాష్కెంట్ సద్భావం అంతరించిపోకుండా రష్యా తన పలుకుబడిని ఏ విధంగా వినియోగిస్తుందో వేచి చూడాలి.

ప్రతిపక్షాల ప్రయత్నాలు

"కాంగ్రెసు ప్రభుత్వ పతనాన్ని" సాధించడానికి మార్గాలను అన్వేషించే నిమిత్తం తాను ఈ నెలలో రాష్ట్రంలోని ప్రతిపక్షాల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఒక ప్రకటన చేశారు. ప్రతిపక్షాల మధ్య ఒక సమష్టి ఎన్నికల ప్రణాళికను రూపొందించడం ఈ సమావేశంలో సాధ్యంకాకపోతే, కనీసం అసెంబ్లీలో కాంగ్రెసు మెజారిటీని తగ్గించడానికి ప్రతిపక్షాలమధ్య ఎన్నికల సర్దుబాట్లనైనా సాధించాలని ఆయన ఆశిస్తున్నారు.

జనరల్ ఎన్నికలు జరిగేముందు ప్రతిసారి ఇలాంటి ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి. అది సహజం కూడా.

అయితే, శ్రీ విశ్వనాథంగారు తలపెట్టిన ఈ కార్యక్రమానికి ఆదిలోనే అవరోధం ఏర్పడినట్టు కనిపిస్తున్నది. పరస్పర విరుద్ధమైన ఆశయ లక్ష్యాలుగల పార్టీల మధ్య సమష్టి ఎన్నికల ప్రణాళికను రూపొందించడం సాధ్యం కాదని, ఇందుకు తాము అంగీకరించబోమని స్వతంత్ర పార్టీ నాయకులు వెంటనే ప్రత్యుత్తరమిచ్చారు. అయితే, స్వతంత్రపార్టీ నాయకులు తన ప్రతిపాదనకు అంగీకరించగలరని, సమష్టి ప్రణాళికకు వారు సమ్మతించగలరని శ్రీ విశ్వనాథంగారు ఇప్పటికీ ఆశిస్తున్నారు.

కాంగ్రెసు ప్రభుత్వ పతనాన్ని సాధించాలన్న విషయంలో ఈ ప్రతిపక్ష నాయకులమధ్య ఎలాంటి అభిప్రాయ భేదం లేదు. కాని, కాంగ్రెసును గద్దెనుంచి దింపిన తరువాత ఈ పార్టీలు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలవా? అన్న ప్రశ్నకు లేదని తప్ప మరొక సమాధానంలేదు. ఈ ప్రశ్నపై ప్రతిపక్షాలమధ్యనే అభిప్రాయ భేదాలున్నట్టు కనిపిస్తున్నది. లెజిస్లేచర్ స్వతంత్రపార్టీ నాయకుడు ప్రతిపక్షాలమధ్య ఎన్నికల సర్దుబాట్లు జరగదగునని భావిస్తుండగా, మౌలికంగా పరస్పర విరుద్ధమైన ఆశయాలుగల పార్టీలమధ్య ఇది సాధ్యంకాదని తాను (శ్రీ) తెన్నేటివారికి స్పష్టం చేసినట్టు లెజిస్లేచర్ స్వతంత్ర పార్టీ ఉప నాయకుడు వెల్లడించారు. "ప్రజాస్వామ్య వ్యతిరేక" ప్రతిపక్షాలతో ఎన్నికల పొత్తుకు ఈ పార్టీ నాయకులు నిరాకరిస్తున్నారు కూడా.

కాగా, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ పతనమే ప్రతిపక్షాల ధ్యేయమైతే, అవి సాధించేది పూజ్యం. 1952 లో మద్రాసు శాసనసభలో ప్రతిపక్షాలన్నీ ఏకమై "యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్"ను ఏర్పాటు చేశాయి. ప్రభుత్వ నిర్మాణావకాశం లభించకపోయేసరికి, కనీసం ఆ అసెంబ్లీ కాలపరిమితి పూర్తిఅయ్యే వరకైనా అవి సమైక్యంగా వుండలేకపోయాయి. యు. డి. ఎఫ్. ఏర్పడిన అయిదారు నెలలలోనే అది విచ్ఛిన్నమైనది. పరస్పర విరుద్ధమైన ఆలోచనలు, ఆశయాలుగల రాజకీయ వర్గాలు, అధికారంలోవున్న పక్షాన్ని గద్దెనుంచి దింపడమే ఏకైక లక్ష్యంగా ఏకమైనప్పుడు ఎన్నికల తరువాత ఏర్పడేది అనిశ్చిత పరిస్థితి, అరాజకమేనని చరిత్ర పాఠం.

ఇండియాలో రెండు పార్టీల వ్యవస్థ ఆవశ్యకత

ఇటీవల మనదేశంలో అనేక ప్రదర్శనలు జరుగుతున్నాయి; పెక్కు ఆందోళనలు సాగుతున్నాయి. ప్రతి సందర్భంలోను ఎంతో కొంత ప్రభుత్వ ఆస్తి నష్టమౌతున్నది.

అయితే, ప్రభుత్వ ఆస్తి అంటే ఎవరిది? అది తమదేనన్న విషయాన్ని ప్రజలు విస్మరిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిని విధ్వంసం చేయడమంటే తమ సొంత ఆస్తిని ధ్వంసంచేసుకొనడమేనని వారు గుర్తించడంలేదు.

ఇటీవల బెంగాల్‌లో జరిగిన అల్లర్లలో కోటి రూపాయల విలువగల ఆస్తినష్టమైనది. ఈ అల్లర్ల వల్ల చివరకు ఇబ్బందినపడింది ప్రజలే: నష్టపడింది వారి ఆస్తి.

ప్రభుత్వ చర్యలపట్ల ఆసమ్మతిని ప్రకటించే హక్కు ప్రజలకు వున్నమాట నిజం. ఇందుకు రాజ్యాంగబద్ధమైన పద్ధతి— తాము శాసనసభలో ఎన్నుకున్న ప్రతినిధుల ద్వారా ప్రభుత్వాన్ని తొలగించడం. అంతేకాక, బహిరంగ ప్రదర్శనలు, బహిరంగ సభలు, పత్రికలద్వారా కూడా ఈ అసమ్మతిని వ్యక్తంచేయవచ్చు. అలాగే నిరశన వ్రతాలద్వారా మరికొందరు తమ అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు.

కాని, ప్రభుత్వ ఆస్తిని-అంటే తమ ఆస్తినే-ప్రజలు ధ్వంసంచేయడమనేది ఎంతమాత్రం సహించరాని విషయం. దాన్ని ప్రతివారు ఖండించవలసిందే.

పోతే, ఇక్కడ మరొక ముఖ్యవిషయాన్ని కూడా మనం గుర్తించాలి. మన దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏర్పడింది. 21 సంవత్సరాల వయస్సుగల ప్రతి యువకునికీ, యువతికీ వోటింగ్ హక్కు ప్రసాదించబడింది.

పాశ్చాత్య దేశాలలో ప్రధానంగా రెండే రెండు పక్షాలు పరస్పర విరుద్ధమైన కార్యక్రమాలతో, విధానాలతో ఎన్నికలలో తలపడతాయి. ఒకొక్కప్పుడు మూడవ పక్షం కూడా వుండవచ్చు. అదిఎప్పుడూ. అనామకంగానే వుంటుంది. ఈ రెండు పార్టీలలో ఏ పార్టీకి మెజారిటీవస్తే, మొత్తందేశం ఆ పార్టీ విధానాలను ఆమోదించినట్టు పరిగణించబడుతుంది. ఎన్నికలలో ఓడిపోయిన పార్టీ మైనారిటీగా వుంటుంది. మెజారిటీ పార్టీ దేశాన్ని పాలిస్తుంది.

దురదృష్టవశాత్తు, ఇండియాలో అలాంటి పద్ధతి అమలులోలేదు. ఇక్కడ చిన్నవి, పెద్దవి చాలా పార్టీలున్నాయి,

ఇవి ఎన్నికలలో పాల్గొంటాయి. తమ ప్రతినిధులను శాసనసభలకు పంపిస్తాయి.

ఇప్పటి పరిస్థితులలో మన శాసనసభలలో కాంగ్రెసుపార్టీదే మెజారిటి. శాసనసభలలో దానికే హెచ్చుగా స్థానాలు కలవు. అయితే, దానికి వోటర్ల సంఖ్యలో మెజారిటీ వున్నట్టులేదు. ఓటర్లలో 45 శాతం దాన్ని సమర్థిస్తున్నా, హెచ్చు స్థానాలు లభించి మెజారిటీ పార్టీగా వున్నంతసేపు అది దేశాన్ని పాలిస్తున్నది.

మనదేశంలో రెండు పార్టీల వద్దరే అమలులో వుంటే, అటు కాంగ్రెస్‌లోనో, ఇటు ప్రతిపక్షంలోనో చేరక తీరనిస్థితి ప్రజలకు ఏర్పడుతుంది. అప్పుడు జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలిస్తే, ప్రజలలో మెజారిటీకి తాను ప్రాతినిధ్యం వహిస్తున్నానని చెప్పుకొనడానికి దానికి అవకాశం కిలుగుతుంది. అప్పుడు దానికి మరింత నైతికబలం చేకూడుతుంది.

దీని అభిప్రాయ మేమిటంటే కేంద్రంలోను, రాష్ట్ర శాసనసభలలోను మెజారిటీవున్న పార్టీ తన ప్రతినిధుల వెనుక మెజారిటీ ఓటర్లు కూడా వున్నారన్న దీమా కలిగివుండాలి. మొత్తం ఓటర్లలో మైనారిటీ మాత్రమే దాని వెనుక వున్నారన్నమాట రాకూడదు.

దీన్ని ఎలా సాధించాలన్న విషయాన్ని తీవ్రంగా ఆలోచించాలి. ఇండియా రాజ్యాంగం ప్రకారం దేశంలోని ప్రతి ఓటరు తన ఇష్టం వచ్చిన స్థానానికి ఎన్నికలలో పోటీచేయడానికి వీలున్నది. ఓట్లు వ్యక్తులకు పడుతున్నాయిగాని రాజకీయపార్టీలకు పడడంలేదు. అందువల్ల, మెజారిటి వోట్లు వచ్చిన పార్టీనే మంత్రివర్గ నిర్మాణానికి రాష్ట్రపతి, లేదా గవర్నర్ ఆహ్వానించే పద్ధతి ఏర్పడడానికి వీలుగా మనం అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించుకొనవలసి వుంటుందేమో పరిశీలించాలి.

(బి. పి. ఎస్.)

వైజ్ఞానిక విశేషాలు:

జంతువులపై రోదసీ యాత్రల ప్రభావం

రష్యాప్రభుత్వం రెండు కుక్కలతో కూడిన "కాస్మాస్-111" అనే స్పుత్నిక్‌ను భూగోళపు కక్ష్యలోకి పంపింది. ఆ జంతువుల పరిస్థితిని గురించి, ఇంకా ఇతర జీవశాస్త్ర సంబంధమైన విషయాలను గురించి ఆ రెండు స్పుత్నిక్‌లు పంపే సమాచారాన్ని జీవశాస్త్రజ్ఞులు శ్రద్ధగా పరిశీలిస్తున్నారు. ఇంకా వివరమైన పరిశీలనలు జరపడం కోసం ఆ సమాచారం పరిశోధక సంస్థలకు పంపబడుతోంది.

ఈ సందర్భంలో ఒక విలేకరి రోదసీ యాత్రికులైన డాక్టర్ బోరిస్ యెగొరోవ్‌ను కలుసుకుని ఈ ప్రయోగాల ముఖ్యోద్దేశాన్ని గురించి, దానివల్ల లభించే ఫలితాల ప్రాముఖ్యతను గురించి చర్చించారు.

యెగొరోవ్ ఇలా అన్నారు: "ఇదివరలో జంతువులతోను, మనుష్యులతోను జరిపిన రోదసీ యాత్రలలో ఏ మాత్రం శ్రమచేసినా రక్తనాళాలలో ఒత్తిడి బాగా ఎక్కువ అయినట్టు గమనించబడింది. అది గుండెకు సంబంధించిన నరాల ప్రతిఫల చర్యల పరిస్థితి మీద ఆధారపడి వుంటుంది. రోదసీ యాత్రచేసేటప్పుడు శరీరంలోని నాడీమండల పరిస్థితి కొంత మారుతుంది. దీని మూలంగా రక్త ప్రసారంలో మార్పు వస్తుంది. ఇప్పుడు "కాస్మాస్"— 111 లో పంపబడిన ఎకోక్ అనే కుక్కమీద అదే ప్రయోగం జరుపబడుతోంది, రెండవ కుక్క అయిన యుగోలియాక్ నాడీ మండల స్థితి కంట్రోలు చేయబడుతోంది. రక్తపు ఒత్తిడిలోను, రక్తపు కూర్పులోను వచ్చే మార్పులకు ప్రతి పరిణామం చెందే మండలం రక్తనాళంలో తప్పకుండా వుంటుంది. ఈ మండలం ఎలావని చేస్తుందో తెలుసుకోవడం, రక్తపు ఒత్తిడి ఖచ్చితంగా ఎంతవుందో కొలవడం ద్వారా మనం భారరాహిత్య ప్రభావం మూలంగా వచ్చే మార్పులను గురించి తెలుసుకోగల్గుతాము.

"దీర్ఘకాల రోదసీయాత్రలలో జంతువుల శరీరంమీద భారరాహిత్య పరిస్థితి ప్రభావం ఎలా వుంటుంది?"

"ఈ ప్రశ్నకు త్వరలోనే మనకు సమాధానం లభిస్తుంది. ఒకే ఒక ప్రయోగంలోనే మనకు పూర్తిచిత్రం రాదు. అయినప్పటికీ, భూమిమీద జరిపిన అనేక పరిశీలనలు ఇంతకుముందు జరిపిన రోదసీయాత్రలలోకెళిసిన సమాచారాన్ని కలిపిచూస్తే కొన్ని స్పష్టమైన నిర్ధయాలకు రాగల్గుతాము. మన రోదసీ యాత్రికులు దీర్ఘకాల రోదసీ యాత్రలు జరపడానికి కావలసిన విలువైన సమాచారం సేకరించబడింది."

"రోదసీయాత్రలుచేసే కుక్కలకు గొట్టాల ద్వారా ఆహారం ఇచ్చే సాధారణ పద్ధతి ఎందుకు అవలంబింపబడుతోంది?"

"రోదసీ యాత్రలు చేసేటప్పుడు పేగులలో సంభవించే కలతలమూలంగా ఆ జంతువులు ఆహారం తీసుకొనడం మానేస్తాయి. అంతేకాక ఆ కుక్కలకు నీరు త్రాగించడం చాలా ముఖ్యం. భార రాహిత్యస్థితిలో అవని తేలికకాదు. అందుచేతనే గొట్టాలద్వారా కుక్కల కడుపులోకి ఆహారాన్ని, నీటిని ఎక్కించడమనే పద్ధతిని అవలంబిస్తున్నాము. వాటికి ఎంత ఆహారం, నీరు కావాలో అంతే వాటి కడుపులోకి పోతుందని మాకు బాగా తెలుసు."

"జోండ్-3" రోదసీ నౌక

చంద్రమండలపు రెండవవైపు ఎలావుందో ఫొటోలు తీసి మనకు పంపిన సోవియెట్ ఆటోమేటిక్ రోదసీ పరిశోధక నౌక "జోండ్-3" ఇంకా తన రోదసీ యాత్రను కొనసాగిస్తూనే వున్నది. మార్చి రెండవ తేదీనాటికి అది భూమికి 15 కోట్ల 30 లక్షల కిలోమీటర్ల దూరంలో వున్నది. భూమికీ, సూర్యునికి మధ్యనున్న దూరంకంటె ఇది ఎక్కువదూరం. ఈ పరిశోధకనౌక ఇప్పటికీ భూమికి సమాచారాన్ని అందజేస్తూనేవున్నది.

1965 జులై 18వ తేదీనుంచి సూర్యకుటుంబంలో ఒక కృత్రిమ ఉపగ్రహమైన ఈ ఆటోమెటిక్ రోదసీ నౌక ప్రస్తుతం సూర్యునినుంచి దూరమౌతూ అంగారక గ్రహ పథంలోకి పోతోంది. కొన్ని నెలల తరువాత అది తిరిగి సూర్యునివైపు వస్తుంది. అలా దూరంగా అది సూర్యునికి దగ్గరకు వస్తూ దూరంగా పోతూ, మళ్ళీ దగ్గరకు వస్తూ తిరుగుతూ వుంటుంది ప్రస్తుతం ఈ "జోండ్ 3 భూమికి అత్యంత ఎక్కువ దూరంలో వుంది. అందులోవున్న పరికరాలన్నీ సరిగానే పనిచేస్తున్నాయి.

15 కోట్ల కిలోమీటర్ల దూరం నుంచి సమాచారం

ఇది చాలా ముఖ్యమైన సమాచారాన్ని మనకు అందజేస్తోంది. 15 కోట్ల కిలోమీటర్ల దూరంనుంచి భూమికి సమాచారాన్ని పంపేటట్టు చేయడమనేది సామాన్య విషయంకాదు. అది రోదసీ సాంకేతిక విజ్ఞానంలో సోవియట్ దేశం సాధించిన పెద్ద విజయం. ఈమధ్య నెలలలోను అది 135 వార్తా ప్రసారాలను భూమికి పంపింది. అందులో శాస్త్రజ్ఞులకు, ఇంజనీర్లకు కావలసిన కొత్త సమాచారం బోలెడంత వుంది.

ఈ రోదసీ పరిశోధక నౌక సూర్యునికి ఎక్కువదూరం అవుతున్న కొలదీ దానికి లభించే సౌరశక్తి సన్నగిల్లుతూ వుంటుంది. ఆ నౌకలో సౌర శక్తితో పనిచేసే విద్యుత్ సప్లయి ఏర్పాట్లు బలహీనమవుతాయన్నమాట. అయినప్పటికీ కూడా అవి సక్రమంగా పనిచేస్తున్నాయంటే, సోవియెట్ శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు అంచనాలు, లెక్కలు సరియైనవే అని రుజువు అవుతోంది.

"జోండ్-3' ఇప్పటికే చాలా పనులను నిర్వర్తించింది. చంద్రమండలపు రెండో వైపు ఫొటోలనుతీసి పంపింది. చంద్రునికి దగ్గరగా వెళ్ళిన వెంటనే అపనిచేయడమెగాక చంద్రునిదాటి చాలాదూరం వెళ్ళిన తరువాత కూడా మళ్ళీ ఫోటోలుతీసి పంపింది దీనినిబట్టి ఆ నౌకలో అమర్చబడిన ఫొటో-టెలివిజన్ పరికరాలు ఎంత శక్తివంతమైనవో రుజువు అవుతుంది.

ఆ నౌక నిక్షేపమార్గ మధ్యలో సరిదిద్దబడింది. దానినిబట్టి అందులో అమర్చబడిన ప్రొపల్షన్ ఇంజను, రేడియోకమాండ్ సిస్టాలు ఎంతచక్కగా పనిచేశాయో రుజువు అవుతుంది, అవి సరియైనవైముకు స్విచ్‌ఆన్ అయి, దాని మార్గం సరిదిద్దబడగానే స్విచ్ ఆఫ్ అయాయి,

"జోండ్,3"తన కక్ష్యలో ఇంకా తిరుగుతూనే వుంటుంది. ముఖ్యమైన విషయం ఏమంటే దానిలో అమర్చబడిన సమాచార ప్రసార సాధనాలింకా నమ్మకంగా పనిచేస్తున్నాయి.

శుక్రుని ఉష్ణోగ్రత అంత ఎక్కువేమీ కాదు

శుక్రగ్రహపు ఉష్ణోగ్రత 300 - 400 డిగ్రీలు వున్నట్టు మన రేడియోశాస్త్ర పరికరాలు తెల్పుతున్నప్పటికీ, అది 50-60 డిగ్రీలకంటె ఎక్కువ వుండదని సోవియెట్ శాస్త్రజ్ఞులైన ప్రొఫెసర్ అలెగ్జాండర్ దినస్కీ వాదిస్తున్నారు.

శుక్రగ్రహాన్ని మనఎడ్వర్డయిజింగ్ పరిశోధకశాలలో ఉపయోగించే గ్యాస్ కండక్షన్ ట్యూబులో ఆయన పోలుస్తున్నారు. వారిలో ప్రాణవాయు కొరతను తట్టుకునే శక్తి మనకంటె ఎక్కువగా వుంటుంది.

ప్రాణవాయు లోపమనేది ఎల్లప్పుడూ శరీరానికి హాని చేయదు. కొన్ని వ్యాధులలో అది ఉపకారం కూడా చేస్తుందని ప్రయోగాల వల్ల రుజువైంది.

ప్రయోగాలు

ఒక దళాన్ని క్రితమే, సోవియెట్ ఎకడమీషియన్ నికొలాయ్ నిరోవిన్ ఉబ్బసవ్యాధికి, కొన్నిరకాల మానసిక వ్యాధులకు ఏత్తయిన ప్రదేశాలలో వుంచడం అనే చికిత్సను సిఫారసు చేశారు. అలాంటి రోగులతో వివిధ ప్రయోగాలు చేసిన మీద ట అయన ఆ నిర్ధయానికి వచ్చారు. కిర్గిజియాలో 1965 అక్టోబర్‌లో జరిగిన గోష్ఠిలో ఈపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు, ఉన్నత ప్రదేశాలలో వుండరమనేది మంచి చికిత్స అని ఆర్మీషున్ శాస్త్రజ్ఞులు చెప్పారు.

మనిషి పర్వతప్రాంతాలలో చాలా కాలం వుంటే అతని శరీరంలోని నాడీ కేంద్రాలు క్రమంగా ప్రాణవాయు కొరతకు అలవాటు పడతాయి.

పర్వతవాతావరణంలో వేసవికాలం గడపడంతోపాటు ముఖ్యమైన ఇతర వాతావరణ పరిస్థితులను వినియోగించుకోవడంమూలంగా శరీర వ్యాపార క్రమంలో మార్పులు తెచ్చి రక్తపోటు వ్యాధిని పూర్తిగాతొలగించవచ్చు.

ఒక విషయాన్ని గురించి మనం ఎంతబాగా అధ్యయనం చేసినప్పటికీ పరిశోధన ఎల్లప్పుడూ ఏదో ఒక కొత్త సంగతి బయటపడుతునే వుంటుంది. ప్రాణవాయులోపం విషయం కూడా అంతే. వివిధ ఎత్తులలోను, వాతావరణాలలోను, ఋతువులలోను, శరీరకార్యకలాపాలలో వచ్చే మార్పులనుగురించి శాస్త్రజ్ఞులు నేడు ప్రత్యేక శ్రద్ధతో పరిశీలనలు జరుపుతున్నారు. ఆ పరిశోధనలు, ప్రాణవాయువు కొరతకు సంబంధించిన ఇతర సమస్యను పరిష్కరించడానికే గాక, మానవ శరీరాన్ని తక్కువ ప్రాణవాయువుగల వాతావరణానికి అలవాటు పడేటట్టు చేయడానికి కూడా వారికి తోడ్పడతాయనడంలో సందేహంలేదు.

అందవిహీనులకు అందాన్ని చేకూర్చే చికిత్సలు

ఒక మనిషికి వంకరముక్కో, వంకర చెవులో వున్నాయనుకోండి. బాటివల్ల అతని జీవితానికి నష్టం ఏమీ కలగనిమాట నిజమే. కాని, అవి ఆ మనిషిలో అనేకసార్లు మానసిక వ్యధకు కారణాలు కావచ్చు. చాలా తరచుగా ఈ లోపాలు, మనిషిని ప్రవర్తనలను,మనోభావాలను చూర్చివేస్తూవుంటాయి. వారు సలక్షణులతో కలవరు. ఎవరికీ కనబడకుండా ఒంటరిగా వుండడానికి ప్రయత్నిస్తారు. ప్రకృతివల్లను, ప్రమాదాలవల్లను వచ్చిన ఆ లోపాలను సరిదిద్దే సంస్థ ఒకటి రష్యన్ ఫెడరేషన్‌లో వుంది, అదేసౌందర్య పోషణ శాస్త్ర పరిశోధక సంస్థ.

ఇటీవల విలేకరులు ఆ సంస్థను సందర్శించడానికి వెళ్ళినప్పుడు, విశాలమైన నేత్రాలు, కొద్దిగా వైకి వంపు తిరిగివున్న ముక్కు, చిరునవ్వుతో వికసించిన చక్కని ముఖం గల ఒక యువతిని మాకు పరిచయం చేశారు. ఆ అమ్మాయి చాలా సంతోషంగా వుంది. శస్త్ర చికిత్స ఆమె రూపు రేఖలనే పూర్తిగా మార్చివేసింది. అంతకు ముందున్న వంకర ముక్కు ఆమెను అంద వికారిణిగా చేసింది. అప్పుడు ఆమెను కొందరు ఆలోతోను, కొందరు అసహ్యంతోను చూస్తూ వుండేవారు, ఆమె నలుగురితో కలిసేదికాదు. కలిసినా ఎవరితోను మాట్లాడేది కాదు. ఆమెముఖంలోవున్న లోపాన్నిఈసంస్థ వారిప్పుడు సరిచేశారు. అందమైన దాన్నిగా చేశారు.

అదే విధంగా వక్కలకు పొడుచుకువచ్చే పెద్ద చెవులుండి, అందవికారంగా కనబడే మరొక యువకునికి కూడా శస్త్ర చికిత్స చేయబడింది. అత డిప్పుడు చక్కగా వున్నాడు.

ఈ సంస్థవారు, పుట్టుకతో వచ్చిన లోపాలను మాత్రమే సరిచేయడంలేదు. ప్రమాదాల వల్ల అందవికారులయిన వారిని కూడా బాగు చేస్తున్నారు. బొగ్గుగనిప్రమాదంలో వికృతమైపోయిన ఒక గని పనివాని ముఖానికి ఉద్యుచ్ఛక్తితో ప్రత్యేక చికిత్సనేసి మామూలు ముఖంలాగ తయారు చేశారు. అలాగే ఒక స్త్రీ ముఖంమీదవున్న మచ్చికపు మచ్చలను, ఒక బాలుని ముఖంమీద వున్న కాలిన మచ్చలను కూడా పోగొట్టారు.

చర్మ రోగాలు

అయితే, చర్మ రోగాలవల్ల ఇతర వ్యాధులవల్ల ఏర్పడే మచ్చలమాట ఏమిటి? వాటిని కూడా ఆ సంస్థవారు రూపుమాపుతున్నారు విద్యుచ్ఛక్తి సహాయంతో కొన్ని రకాల కణతులను పోగొడుతున్నారు. ద్రవరూపంలోనున్న నత్రజని సహాయంతో పురుగులను, మనోభావాలను చూర్చివేస్తూవుంటాయి. వారు సలక్షణులతో కలవరు. ఎవరికీ కనబడకుండా ఒంటరిగా వుండడానికి ప్రయత్నిస్తారు. ప్రకృతివల్లను, ప్రమాదాలవల్లను వచ్చిన ఆ లోపాలను సరిదిద్దే సంస్థ ఒకటి రష్యన్ ఫెడరేషన్‌లో వుంది, అదేసౌందర్య పోషణ శాస్త్ర పరిశోధక సంస్థ.

ఇటీవల విలేకరులు ఆ సంస్థను సందర్శించడానికి వెళ్ళినప్పుడు, విశాలమైన నేత్రాలు, కొద్దిగా వైకి వంపు తిరిగివున్న ముక్కు, చిరునవ్వుతో వికసించిన చక్కని ముఖం గల ఒక యువతిని మాకు పరిచయం చేశారు. ఆ అమ్మాయి చాలా సంతోషంగా వుంది. శస్త్ర చికిత్స ఆమె రూపు రేఖలనే పూర్తిగా మార్చివేసింది. అంతకు ముందున్న వంకర ముక్కు ఆమెను అంద వికారిణిగా చేసింది. అప్పుడు ఆమెను కొందరు ఆలోతోను, కొందరు అసహ్యంతోను చూస్తూ వుండేవారు, ఆమె నలుగురితో కలిసేదికాదు. కలిసినా ఎవరితోను మాట్లాడేది కాదు. ఆమెముఖంలోవున్న లోపాన్నిఈసంస్థ వారిప్పుడు సరిచేశారు. అందమైన దాన్నిగా చేశారు.

అదే విధంగా వక్కలకు పొడుచుకువచ్చే పెద్ద చెవులుండి, అందవికారంగా కనబడే మరొక యువకునికి కూడా శస్త్ర చికిత్స చేయబడింది. అత డిప్పుడు చక్కగా వున్నాడు.

ఈ సంస్థవారు, పుట్టుకతో వచ్చిన లోపాలను మాత్రమే సరిచేయడంలేదు. ప్రమాదాల వల్ల అందవికారులయిన వారిని కూడా బాగు చేస్తున్నారు. బొగ్గుగనిప్రమాదంలో వికృతమైపోయిన ఒక గని పనివాని ముఖానికి విద్యుచ్ఛక్తితో ప్రత్యేక చికిత్సనేసి మామూలు ముఖంలాగ తయారు చేశారు. అలాగే ఒక స్త్రీ ముఖంమీదవున్న మచికపు మచ్చలను ఒక బాలుని ముఖంమీద వున్న కాలిన మచ్చలను కూడా పోగొట్టారు.

చర్మ రోగాలు

అయితే, చర్మ రోగాలవల్ల ఇతర వ్యాధులవల్ల ఏర్పడే మచ్చలమాట ఏమిటి? వాటిని కూడా ఆ సంస్థవారు రూపుమాపుతున్నారు విద్యుచ్ఛక్తి సహాయంతో కొన్ని రకాల కణతులను పోగొడుతున్నారు. ద్రవరూపంలోనున్న నత్రజని సహాయంతో పురుగులను, మనోభావాలను చూర్చివేస్తూవుంటాయి. వారు సలక్షణులతో కలవరు. ఎవరికీ కనబడకుండా ఒంటరిగా వుండడానికి ప్రయత్నిస్తారు. ప్రకృతివల్లను, ప్రమాదాలవల్లను వచ్చిన ఆ లోపాలను సరిదిద్దే సంస్థ ఒకటి రష్యన్ ఫెడరేషన్‌లో వుంది, అదేసౌందర్య పోషణ శాస్త్ర పరిశోధక సంస్థ.

ఇటీవల విలేకరులు ఆ సంస్థను సందర్శించడానికి వెళ్ళినప్పుడు, విశాలమైన నేత్రాలు, కొద్దిగా వైకి వంపు తిరిగివున్న ముక్కు, చిరునవ్వుతో వికసించిన చక్కని ముఖం గల ఒక యువతిని మాకు పరిచయం చేశారు. ఆ అమ్మాయి చాలా సంతోషంగా వుంది. శస్త్ర చికిత్స ఆమె రూపు రేఖలనే పూర్తిగా మార్చివేసింది. అంతకు ముందున్న వంకర ముక్కు ఆమెను అంద వికారిణిగా చేసింది. అప్పుడు ఆమెను కొందరు ఆలోతోను, కొందరు అసహ్యంతోను చూస్తూ వుండేవారు, ఆమె నలుగురితో కలిసేదికాదు. కలిసినా ఎవరితోను మాట్లాడేది కాదు. ఆమెముఖంలోవున్న లోపాన్నిఈసంస్థ వారిప్పుడు సరిచేశారు. అందమైన దాన్నిగా చేశారు.

అదే విధం

ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సలహాసంఘం ఘనవిజయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

నూరుకోట్ల డాలర్లతో ఆసియా అభివృద్ధి బ్యాంకిని నెలకొల్పడం, ఆసియా పారిశ్రామికాభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘం ఘనవిజయంగా గత సంవత్సర చరిత్రలో పేర్కొనదగినది.

ఆసియా, దూర ప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘం 22వ సమావేశం నేటితో ఇక్కడ ముగియనున్నది.

అభివృద్ధి బ్యాంకికి 50 లక్షల డాలర్ల పెట్టుబడి అధికంగా లభించింది. జూలై నుంచి బ్యాంకి పనిచేయడం ప్రారంభిస్తుంది. ఈ ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధికి పరిశ్రమలకు సంబంధించిన సమావేశం వారు కృషిచేస్తారు. ప్రపంచ బ్యాంకి నుంచి లభించే ఋణాలుకాక అభివృద్ధి బ్యాంకి నుంచి అదనంగా ఋణాలు లభిస్తాయి.

పెట్టుబడికి అదనంగా బ్యాంకుకు ప్రత్యేక నిధులు ఏర్పడుతాయి. పెట్టుబడి నుంచి ఇచ్చే ఋణాలను గట్టిషరతులపై ఇస్తారు. ప్రత్యేక నిధులనుంచి ఇచ్చే ఋణాలను కొంచెం వెనుకబాటు వర్తతిపై ఇస్తారు. ప్రత్యేక నిధికి 10 కోట్ల డాలర్లు ఇప్పటికే లభించాయి. అభివృద్ధి చెందిన దేశాలు మరింతగా పెట్టుబడి పెట్టగలరని భావిస్తున్నారు.

ఆసియా పారిశ్రామికాభివృద్ధి మండలి వారు ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి పథకాలను సమన్వయ పరుస్తారు.

భారీఎత్తు పరిశ్రమలను సంయుక్తంగా నెలకొల్పుతారు. ఇండియాలో ఉక్కు కర్మాగారాలు, బర్మాలో కాగితం మిల్లులు నెలకొల్పడం వంటివి ఈ కార్యక్రమం కిందకు వస్తాయి.

ఇనుము, ఉక్కు, ఎరువులు, అల్యూమినియం గుజ్జు, కాగితం, యంత్రాలు, రవాణా పరికరాలు, పెట్రోకెమికల్స్ పరిశ్రమలపై అభివృద్ధి మండలి తన కార్యక్రమాన్ని కేంద్రీకరించి కృషిచేస్తుంది.

ఇండియా చొరవ తీసుకొన్నందువల్ల అభివృద్ధిచెందుతున్న ఇకేఫ్ దేశాల ప్రతినిధులు ప్రపంచ ప్రాముఖ్యంగల చర్యను తీసుకోవాలని నిర్ణయించారు. ఆఫ్రికన్, లాటిన్ అమెరికా, ఆసియా దేశాల సభ్యులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 1967 ప్రారంభంలో ఈ సమావేశం జరుగుతుంది.

అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఉత్పత్తులను అభివృద్ధిచెందిన దేశాలకు ఎగుమతి చేసి విదేశీమారకం సంపాదించడం ఈ సమావేశం లక్ష్యం.

గత 10 సంవత్సరాలుగా అనేక దేశాలు ప్రణాళికలను అమలుపరుస్తున్నారు.

వ్యవసాయాభివృద్ధికి సమావేశంలో ఇతర ప్రాధాన్యం ఇచ్చారు. జనాభా పెరుగుదల విషయంపై వీరు ఆందోళన వెల్లడించారు.

ఆసియా రాజ్యాలు వ్యవసాయోత్పత్తులను పెంపుదల చేయాలని కోరాయి. వ్యవసాయ ప్రాతిపదికగాగల పరిశ్రమలను ప్రారంభించాలని నెదర్లాండ్స్ ప్రతినిధి పేర్కొన్నారు.

జనన సంఖ్య తగ్గించాలని యించుమించుగా ప్రతి ఒక్కరూ అభిప్రాయాన్ని వెల్లడించారు.

అర్థికాభివృద్ధికి చైనాలో అంగబలాన్ని ఏ విధంగా ఉపయోగించుకొంటున్నదీ పాకిస్తాన్ ప్రతినిధి వివరించారు.

భారీ ఎత్తున విద్యా సౌకర్యాల విస్తరణ జరగాలని సమావేశంలో పేర్కొన్నారు.

ఎయిర్ ఇండియా వివాద పరిష్కారానికి సత్వర చర్యలు

శ్రీ జె. ఆర్. డి. తాతా ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 4— నావిగేటర్ల సమ్మెవల్ల ఏర్పడిన పరిస్థితిని ప్రభుత్వం 48 గంటలకు మించి కొనసాగనీయదని ఎయిర్ ఇండియా సంస్థ చైర్మన్ శ్రీ జె. ఆర్. డి. తాతా ఇక్కడ ప్రకటించారు.

అంచేలే ఆఫ్‌ను పొడిగించడం జరుగుతుందా అని ప్రశ్నించగా వ్యాఖ్యానించడానికి శ్రీ తాతా నిరాకరించారు.

ఢిల్లీలో కేంద్ర మంత్రులతోను, తదితర ప్రభుత్వోద్యోగులతో చర్చలు జరిపి బొంబాయి తిరిగి వచ్చిన పిమ్మట కాంట్రాక్ట్ విమాన క్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ తాతా పై విధంగా అన్నారు.

నావిగేటర్లసమ్మెకల్ల ఏర్పడిన పరిస్థితిలో ఎట్టి మార్పు లేదని ఆయన వివరించారు.

ఇండియా సహాయార్థం శాంటియాగోలో నిధిసేకరణ

శాంటియాగో, ఏప్రిల్ 4— ఇండియాలోని అనావృష్టి బాధితుల సహాయార్థం బడిపిల్లలు, బాలికలు నగరమంతట తిరిగి నిధులను వసూలు చేశారు.

ఆకలినుంచి భారత ప్రజాధీకం సమర్థవంతమైన విధంగా సహాయం చేయనలసిందిగా మొన్న ప్రజలకు ఓటీ ప్రధాన మంత్రి వాజ్పేయి విజ్ఞప్తి చేశారు,

న్యూస్‌ప్రింట్ కొరత నివారణ చర్యలు

శ్రీ రాజ్‌బహదూర్ వివరణ

పాట్నా, ఏప్రిల్ 4— దేశంలో న్యూస్‌ప్రింట్ నష్టపు పరిస్థితిని మెరుగుపరచడానికి భారతప్రభుత్వం తగుచర్యలను తీసికొంటున్నదని నిన్న యిక్కడ రేడియో, సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ ప్రకటించారు.

ఇప్పటికొరత నెదుర్కొనడానికి రూపాయి చెల్లుబడిగల దేశాల నుంచి న్యూస్‌ప్రింట్‌ను దిగుమతి చేసికొనడానికిగల అవకాశాల గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

చతుర్థ ప్రణాళికలో ప్రైవేట్ పరిశ్రమాభివృద్ధికై ప్రభుత్వం ప్రత్యేక సంస్థను నెలకొల్ప సంకల్పించిందని, ఇందునిమిత్తం 35 కోట్ల పెట్టుబడిని కూడా కేటాయించామని ఆయన వెల్లడించారు.

తృతీయ ప్రణాళిక కాలంలో ప్రయివేట్ రంగంలో మూడు న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీలను స్థాపించదలచగా వివిధ కారణాలవల్ల అందులో ఒక్కటికూడా నెలకొనలేదని శ్రీ రాజ్‌బహదూర్ పేర్కొన్నారు.

ఈ మూడు ఫ్యాక్టరీలను నల్గవ ప్రణాళికలో ప్రభుత్వరంగంలోనే స్థాపించడానికి నిశ్చయించామని ఆయన తెలిపారు.

ఈ ఫ్యాక్టరీలలో ఒక్కొక్కదాని సాలుసరి ఉత్పాదక శక్తి అరవై వేల టన్నుల వరకు వుండగలదని, పీపా ఫ్యాక్టరీ ఉత్పాదక శక్తికికూడా నల్గవ ప్రణాళికాకాలంలో 30 వేల నుంచి 75 వేల టన్నులవరకు పెంచగలమని ఆయన తెలియజేశారు.

ఇండియాలో ఆహార పరిస్థితి

న్యూజిలెండ్ ప్రధాని వివరణ

వెల్లింగ్‌టన్, ఏప్రిల్ 4— ఇండియాలో ప్రస్తుతం ఆహార రంగంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితి వల్ల ఎవరూ మరణించడం సంభవించబోదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తనతో చెప్పినట్లు న్యూజిలెండ్ ఉప ప్రధాని జాన్‌మార్టల్ నిన్న రాత్రి తెలిపారు.

ఆయన న్యూఢిల్లీలో ఇకేఫ్ సమావేశానికి హాజరై నిన్న రాత్రి తిరిగివచ్చారు.

ఇండియాలో ఆహార పరిస్థితిపై కొన్ని దేశాల పత్రికలలో వస్తున్న వార్తలు శ్రీమతి గాంధికి వివరం కలిగించినవని ఆయన అన్నారు.

ఇండియాలో చాలామంది ప్రజలు చాలా తక్కువపంట పండించడానికి చాలా హెచ్చు కాలాన్ని వినియోగిస్తారని కూడా ఆయన అన్నారు.

ఢిల్లీలో భారతీయ వైమానికదళం 33 వ వార్షికోత్సవం సందర్భంలో విమాన విన్యాసాలను తిలకిస్తున్న రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ ప్రభృతులు

సమైక్య సాధనలో సైనికదళాలపాత్ర

జనరల్ చౌధురి ప్రశంస

ఆలీఘర్, ఏప్రిల్ 4—దేశంలో సమైక్య సాధనకు సైన్యం గొప్ప సాధనంగా ప్రతీకగాను వున్నదని భారత సైనికదళాధికారుల ప్రధానాధిపతి జనరల్ జె. ఎన్. చౌధురి ఇక్కడి ఆలీఘర్ ముస్లిం యూనివర్సిటీ అధ్యాపకుల, ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ వక్కాణించారు.

దేశంలోని అన్ని ప్రాంతాలలోని యువకులను సైన్యంలోకి రిక్రూట్ చేసుకుంటున్నారని, వారిలో విభేదాలు తొలగిపోయి సమైక్యానికి చిహ్నంగా రూపొందుతున్నారని ఆయన చెప్పారు.

బ్రిటిష్‌వారి హయాంలో భారత సైన్యం కిరాయి సైన్యంగా వుండేదని. కాని ఇప్పుడిది పర్వ స్వతంత్రమైన సైన్యంగా మార్పు చెందినదని క్రిందటి ఏడాదిలో జరిగిన ఇండో-పాక్ యుద్ధంలో ఎంతో క్లిష్టమైన చర్యలుకూడా అమలు జరపగలదని రుజువు చేసుకొనడమేకాక ప్రపంచదేశాల ప్రశంసలు అందుకున్నదని జనరల్ చౌధురి పేర్కొన్నారు.

రక్షణ వ్యవస్థ చాలావరకు సాంకేతిక రూపంలోకి వస్తున్నదని, ఇది ఎంతో వ్యయభారంతో కూడినదని మనకు అవసరమైన రక్షణ సామగ్రిని స్వయంగా తయారు చేసుకొనని పక్షంలో విదేశాల నుంచి ఎంతో ఖర్చుపెట్టి సామగ్రి కొనుగోలు చేయడంతోపాటు, వారు విధించే షరతులకు తలవగ్గవలసి వస్తుందని ఆయన అన్నారు.

సైన్యంలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అనేకమంది యోధులుకలరని చెబుతూ పరమ వీరచక్ర పతకగ్రహీత అబ్దుల్‌హమీద్ శౌర్యపరాక్రమాలను జనరల్ చౌధురి కొనియాడి, ఆ మృతివీరునికి జోహారు అర్పించారు.

యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ నవాబ్ అలియావర్ జంగ్ జనరల్ చౌధురికి స్వాగతం చెప్పిన సందర్భంలో మాట్లాడుతూ ఇండో-పాక్ యుద్ధం సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు సుమారు మూడు వేలమంది సైనిక దళాలకు సహాయ కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొన్నారని తెలియజేశారు.

ఇండియాలో నియంతృత్వ ప్రమాదం: శ్రీ గోరే హెచ్చరిక

గౌహతి, ఏప్రిల్ 4—

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి ఆలవాలమైనందున ఇండియాలో నియంతృత్వ ప్రభుత్వం ఏర్పడవచ్చునని ప్రజా సోషలిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. జి గోరే నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ నియంతృత్వం వ్యక్తిగతంగాగాని, లేక సైనికంగాగాని ఉండవచ్చునన్నారు.

18 సంవత్సరాల పరిపాలన అనంతరం దారిద్ర్యం, ఆకలి, నిరుద్యోగం మినహా మరేమీ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో పేద ప్రజలకు సమకూర్చలేకపోయిందని అస్సాం యూనిట్‌వారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ గోరే చెప్పారు.

స్వాతంత్ర్యం లభించిన తరువాత, గాంధీజీ మరణానంతరం కాంగ్రెస్ పెడమార్గం పట్టిందన్నారు. సోషలిజానికి దూరమైపోతున్నదన్నారు. ధనికులకు, పేదలకు మధ్య అంతరం మితిమీరిపోతున్నదన్నారు. దారిద్ర్యం, ఆకలి, నిరుద్యోగం పెచ్చుపెరిగి పోతున్నాయన్నారు.

చైనా, పాకిస్తాన్‌లతో వ్యవహరించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు.

కాశ్మీర్‌ను కబళించాలన్న ఆకాంక్ష పాకిస్తాన్‌కు ఉన్నందున దానిని విశ్వసించరాదని, అందువల్ల తాష్కెంట్ ప్రకటనను పూర్తిగా తమ పార్టీ వ్యతిరేకించడం జరిగిందని శ్రీ గోరే చెప్పారు. కాశ్మీర్‌ను కబళించే వరకు పాకిస్తాన్ సంతృప్తి చెందదని ఆయన అన్నారు

ఇండియాలో గల ఆత్మరంగిక శక్తులకు సహాయం చేస్తూ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడానికి ప్రోత్సహించేవారితో ఏ విధంగా స్నేహం సమకూరగలదని అన్నారు. మిజోలను, అజ్ఞాత నాగాలను ఈ సందర్భంలో ఆయన పేర్కొన్నారు.

తాష్కెంట్ ప్రకటనను పాకిస్తాన్ లెక్కచేయలేదని సరిహద్దులలో తిరిగి సేనలను సమీకరించడం ప్రారంభించిందని కూడా శ్రీ గోరే వివరించారు,

ఈ అంశాల ననుసరించి పరిపాలన చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్న నిర్ణయానికి రావలసివస్తున్నది అని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య విధానాలనుంచి ప్రభుత్వం తప్పుకొంటున్నదని, ఈ విధంగా కొనసాగనిస్తే యదార్థమైన సోషలిస్టు ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం కిల్లకాగలదని ఆయన అన్నారు,

అధికార పార్టీ సరిగా పరిపాలన చేయకపోవడంవల్ల అన్యాయం, పాకిస్తాన్ వంటి దేశాలలో ఏమైనదినిపించిందనలేనిదిగా ప్రజలకు అయన విజ్ఞప్తిచేశారు. అక్కడ అధికారం సైనికుల హస్తగతమైన సంగతిని ఆయన ప్రస్తావించాడు ఇండియాలో కూడా అదేవిధమైన పరిస్థితులకు దారితీస్తున్నదన్నారు.

హింసాకాండకు ప్రతిపక్షాల తోడ్పాటు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వివరణ

భోపాల్, ఏప్రిల్ 4—

అధికార పార్టీ వచ్చే జనరల్ ఎన్నికల అనంతరం కూడా తిరిగి అధికారంలోకి వస్తుందన్న విశ్వాసం ప్రతిపక్షాలవారికి కలగడం వల్ల వారు హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరస్తున్న జాతీయ ప్రణాళికకు ప్రతిపక్షాలవారు చిక్కుకు కలిగించడం వివారకరమైన విషయంగా శ్రీ కామరాజ్ పేర్కొన్నారు. మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన నేడు ప్రసంగించారు. ప్రజల జీవనప్రమాణాన్ని పెంపొందించడానికి, సమస్యలను పరిష్కరించడానికి ప్రతిపక్షాలవారికి ఎట్టి పథకాలు లేవని ఆయన అన్నారు.

ప్రతిపక్షాలు సమస్యలను కొనసాగిస్తాయన్నారు. వీటిని పరిష్కరించడానికి వారికి ఏమైనా ప్రణాళికలు ఉన్నాయా అని శ్రీ కామరాజ్ ప్రశ్నించారు.

ఇతర పార్టీలకు సహాయం చేయడం ద్వారా కాంగ్రెస్‌ను బలహీనపరచజూచే కొద్దిమంది పెట్టుబడిదారుల ప్రయత్నాలను జాగ్రత్తగా కనిపెట్టి ఉండాలని కాంగ్రెసు కార్యకర్తలను ఆయన హెచ్చరించారు. సంఘంలో తరతమ భేదాలను తొలగించాలన్న కాంగ్రెసు సిద్ధాంతానికి వీరు వ్యతిరేకులని ఆయన అన్నారు. కొద్దిమంది వ్యక్తుల చేతిలో సంపద కేంద్రీకృతం కారాదని కాంగ్రెసు భావిస్తున్నదన్నారు. అయితే పెట్టుబడిదారులతో తమకు ఎట్టి తగాదాలేదని ఆయన చెప్పారు.

సోషలిజం తమ ధ్యేయంగా కొన్ని పార్టీలు పేర్కొంటున్నాయని, అయితే సోషలిజం సాధనలో వారు అవరోధాలు కల్పిస్తున్నారని శ్రీ కామరాజ్ అన్నారు. వారి కార్యాచరణ ననుసరించి వారికి సోషలిస్టు విధానాలపట్ల విశ్వాసం లేదని వ్యక్తమవుతున్నదన్నారు. సోషలిజాన్ని వ్యతిరేకిస్తున్న స్వతంత్ర పార్టీతో అట్టి పార్టి ఒకటి పొత్తు కుదుర్చుకోవడం విచిత్రమైన అంశంగా ఆయన పేర్కొన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణం పెరగనిదే ఏమీ సాధించలేమని ఆయన చెప్పారు,

కాంగ్రెసు ప్రభుత్వం పై విషయంలో గట్టి చర్యలు తీసుకొన్నదన్నారు. ప్రజల అభివృద్ధికోసం పారిశ్రామిక, వ్యవసాయ రంగాలను త్వరితగతిని మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా కలదన్నారు.

అధిక సంతలను పండించడానికి అనువుగా వ్యవసాయదారులకు ఋణాలు ఇవ్వాలని శ్రీ కామరాజ్ చెప్పారు. ఋణాలు మంజూరుచేయడం మాత్రం చాలదని, త్వరితంగా డబ్బు తిరిగేవిధంగా ప్రభుత్వంచూడాలని ఆయన చెప్పారు. పెట్టుబడిదారులకు లైసెన్సులు మంజూరుచేసి విదేశాలనుంచి పరికరాలు తెప్పించుకోవడానికి ప్రభుత్వం అర్థికంగా సహాయం చేస్తున్నదని, చిన్న రైతులకుకూడా సహాయం చేయాలని ఆయన కోరారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెస్ అభ్యర్థుల తుది నిర్ణయం చేసే అధికారం కేంద్ర ఎన్నికల సంఘానికి అప్పగించడం జరిగిందనిమధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా చెప్పారు. ఆయా ప్రాంతాలలో అభ్యర్థులకుగల ప్రజ్ఞాతి ననుసరించి ప్రదేశ్ కాంగ్రెస్ కేవలం పేర్లను మాత్రం సిఫారసు చేస్తుందన్నారు. ప్రతిపక్షం చర్యలను ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో బస్సుల రవాణా జాతీయకరణ పథకం విషయం ఆయన ప్రస్తావించారు.

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ రాష్ట్రంలో ఏప్రిల్ అంద తేదీన హర్తాల్ జరిపినప్పుడు ఎట్టి దుస్సంఘటన జరగకుండాచూడాలని ఈ విషయంలో అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేసినట్టు కలకత్తా వార్త.

చైనా అభివృద్ధికి దీర్ఘకాలిక కృషి అవసరమని

పీపుల్స్ డెయిలీలో ఉద్బోధ

పీకింగ్, ఏప్రిల్ 4— చైనా దేశాన్ని ఆధునిక పద్ధతులలో అభివృద్ధి పరచాలంటే ప్రజలు పెక్కు సంవత్సరాలపాటు తీవ్రంగా కృషి సాగించాలన్న బోధనలు జరుగుతున్నాయి.

పీపుల్స్ డెయిలీ పత్రిక మొదటి పేజీలో ఒక వ్యాసం ప్రచురిస్తూ ఈ విషయాన్ని తెలిపింది.

ఈ ఏడాది ఆరంభంలో పరిశ్రమలు, రవాణా విషయాలపై జరిగిన మహాసభలను గురించి ఈ వ్యాసంలో పేర్కొనబడింది.

ఆ సభలలో చైనా తృతీయ ప్రణాళికపై ప్రధానంగా చర్చలు జరిగినట్టు ఈ వ్యాసం వివరించింది.

ఖండోలీ సమీపంలో పోలీసు కాల్పులు

ఒక వ్యక్తికి గాయాలు

అగ్రా, ఏప్రిల్ 4—ఖండోలీ ప్రాంతంలోని ఖన్స్ అచలు గ్రామీణులు హద్దుమీరి వ్యవహరించినందున పోలీసులు నిన్న జరిపిన కాల్పుల ఫలితంగా ఒక వ్యక్తికి గాయాలయినాయి.

ఒక స్త్రీసహా అయిదుగురు వ్యక్తులను ఈ సందర్భంలో అరెస్టు చేశారు.

జోర్డాన్‌కు అమెరికాచే సైనిక విమానాల విక్రయం

వాషింగ్టన్, ఏప్రిల్ 4— జోర్డాన్‌కు పరిమితంగా సైనిక జెట్ విమానాలను విక్రయించడానికి అమెరికా అంగీకరించినట్టు పెంటాగాన్ ప్రకటించింది,

ఇందుకు ఈ రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది.

కానీ ఈ ఒప్పందం వివరాలేమీ వెల్లడికాలేదు. అమెరికా ఎన్ని విమానాలను జోర్డాన్‌కు విక్రయించగలదో తెలపడానికి అమెరికా పెంటాగాన్ ప్రతినిధి నిరాకరించారు.

ఇండియా, పోలెండ్‌లమధ్య కొత్త వాణిజ్య ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు చేస్తున్న పోలిష్ విదేశ వాణిజ్య మంత్రి శ్రీ ట్రాంపెజిన్‌స్కి (ఎడమవైపు), కేంద్రమంత్రి శ్రీ మనుభాయ్ షా

దక్షిణ వియత్నాంలో ఉద్రిక్తత సడలింపు

అధికారాన్ని సివిలియన్‌లకు అప్పగించే ఏర్పాటు చేయాలని అమెరికా సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 4—

సివిల్ అధికారులకు ప్రభుత్వాన్ని అప్పగించే యంత్రాంగాన్ని త్వరితంగా నెలకొల్పాలని సైగాన్ సైనిక ప్రభుత్వాన్ని అమెరికా కోరుతున్నట్టు తెలియవచ్చింది.

ఈ చర్య వల్ల దక్షిణ వియత్నాంలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శకులు సృష్టించిన రాజకీయ ఉద్రిక్తతను సడలించవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నది.

అధికారాన్ని పౌర ప్రభుత్వానికి అప్పగించడానికి పథకాన్ని రూపొందించే నిమిత్తం ఒక కమిషన్‌ను నియమించాలని సైగాన్‌లోని అమెరికా రాయబారి సైగాన్ ప్రధానిని కోరుతున్నారు.

డీన్‌రస్క్ భావన

దక్షిణ వియత్నాంలో సైనిక ప్రభుత్వం పతనమయ్యే అవకాశాలు లేవని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ నిన్న పేర్కొన్నారు.

ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అక్కడ సైనిక దళాలు బాలా పటిష్టమైనవని, క్రమశిక్షణలో కూడినవని అన్నారు.

ఇప్పుడు సైనిక ప్రభుత్వాధికారులు తమకు తామే రిపరెండం లేదా ప్లెబిసైట్ నిర్వహించడానికి, ఆ తర్వాత వీలైనంత త్వరలో ఎన్నికలు జరిపించడానికి అంగీకరించారని, ఇది తమకు సంతృప్తికరంగా వున్నదని రస్క్ అన్నారు.

అమెరికా మహిళలకు విజ్ఞప్తి: ఇందిరాగాంధి సంతకం

న్యూయార్క్, ఏప్రిల్ 4—వియత్నాంలో యుద్ధవిరమణకు తోడ్పడవలసిందిగా అమెరికన్ మహిళలకు విజ్ఞప్తిచేస్తూ, 37 దేశాలకు చెందిన మహిళల సంతకాలతో ఒక పత్రం ప్రచురించబడింది.

ఈ పత్రంపై శ్రీమతి ఇందిరా గాంధి కూడా సంతకం చేశారు.

నిన్న న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ఈ విజ్ఞప్తిని ఒక ప్రకటనగా ప్రచురించారు.

ఈ విజ్ఞప్తిపై శ్రీమతి ఇందిరా గాంధి ఎప్పుడు సంతకంచేశారో తెలియదు. అయితే ఆ ప్రకటనలో ఆమె పేరును "ఇందిరా గాంధి, ఇండియా సమాచార ప్రసారశాఖ మాజీ మంత్రిణి (ప్రస్తుత ప్రధాని) అని వుంది,

ఈ విజ్ఞప్తిపై సంతకాలు చేసిన భారతీయ మహిళలలో కేంద్ర ఆరోగ్యమంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ కూడా వున్నారు.

సెనేటర్ మాన్స్‌ఫీల్డు సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 4— వియత్నాంలో శాంతి సాధనను గురించి చర్చలు జరపడానికై తిరిగి జెనీవా సభను ఏర్పాటు చేయడానికి రష్యా చర్యలు తైకొనాలని సెనెటర్ మైక్‌మాన్స్‌ఫీల్డు నిన్న సూచించారు.

రష్యా చిత్తశుద్ధితో శాంతిని కోడతున్న పక్షంలో జెనీవా సభకు బ్రిటన్‌తో సహాధ్యక్షురాలుగా అది తన కర్తవ్యాన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నాం ప్రధాని ప్రకటన

సైగాన్, ఏప్రిల్ 4— దక్షిణ వియత్నాం ప్రధాని గుయెన్‌కాన్ నిన్న ఒకప్రకటనచేస్తూ వియత్‌కాంగ్ దళాలు ఆక్రమించిన ఇతర ప్రాంతాలను తాము విముక్తి చేయలేకపోయినప్పటికీ దానంగ్‌ను కూడా విముక్తి చేయనున్నామన్నారు.

మధ్య వియత్నాంలో విద్యార్థి తిరుగుబాటును అణచివేయడానికి తాము సాయుధ దళాలను ఉపయోగించలవని ఆయన అన్నారు.

ఏప్రిల్ రెండవ తేదీ రాత్రి సుమారు 15 వేలమంది సైగాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

వారిలో కొందరు రేడియో స్టేషన్‌ను కబళించుకొనాలని అభిలషించారు.

గుంపుపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఇది ఇలా వుండగా రాజ్యాంగాన్ని రూపొందించడానికై దేశంలోని అన్నిప్రధాన రాజకీయ సభలను తాము ఏర్పాట్లు చేయనున్నట్టు సైనిక నాయకులు ప్రకటించారు.

అయిదు అమెరికన్ విమానాల ధ్వంసం

పీకింగ్, ఏప్రిల్ 4—ఉత్తర వియత్నాం సైనికులు గతమూడు రోజులలో అయిదు అమెరికన్ విమానాలను కూల్చివేసినట్టు, పెక్కుమంది అమెరికన్ పైలట్‌లను పట్టుకొన్నట్టు నవజైనా వార్తా సంస్థ ప్రకటించింది.

"ఇప్పుడునావిగేటర్లతో చర్చల ప్రశ్న లేదు"

రాజ్యసభలో శ్రీ సంజీవరెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

ఎయిర్ ఇండియా కార్పొరేషన్ నావిగేటర్లు చట్టవిరుద్ధంగా సమ్మెచేస్తున్న సమయంలో వారితో చర్చలు జరిపే ప్రశ్న లేదని రవాణా, విమానయాన శాఖామంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు.

వారిని లాలించడం ప్రమాదకరమని ఆయన అన్నారు.

శ్రీ ఘూపేషగుప్తా మాట్లాడుతూ నావిగేటర్లకు రవాణాశాఖ స్టేట్‌మంత్రి, శ్రీ పూనాచా మధ్య చర్చలలో కొంత అభివృద్ధి ఏర్పడిందా అని, శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్ నుంచి తిరిగి రాగానే అదంతా తుడిచిపెట్టుకుపోయిందా అని అడిగారు.

నావిగేటర్లకు గడువు సమాప్తి

నావిగేటర్లు తిరిగి డ్యూటీలోకి చేరడానికి నేటి మధ్యాహ్నంవరకు విధించిన గడువు దాటిపోయినా ఒక నావిగేటర్‌కూడా పనికి హాజరుకాలేదు.

ఈ రోజు మధ్యాహ్నంలోగా డ్యూటీలోకి చేరాలని లేకపోతే వారిపై చర్యలు తీసికొనబడతాయని ఎయిర్ ఇండియా సంస్థ నిర్వాహకులు నావిగేటర్లకు ఈ నెల రెండవ తేదీన జాబులు పంపారు.

కాగా కొన్ని షరతులను పాటించే పక్షంలో నావిగేటర్లు లేకుండా తాము విమానాలు నడపడానికి సిద్ధంగా వున్నామని ఎయిర్ ఇండియా పైలట్‌లు మేనేజ్‌మెంటుకు తెలిపారని తెలియవచ్చింది.

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు సమస్య

ఢిల్లీ సమావేశంలో ప్రస్తావించగలనని వినాయకరావు పాటిల్ వివరణ

బొంగాబాద్, ఏప్రిల్ 4— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ 10 వ తేదీన ఢిల్లీలో ఏర్పాటుచేసే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశానికి తాను హాజరుకాగలనని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వినాయకరావు పాటిల్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

ఎజెండాలో మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు సమస్య లేకపోయినప్పటికి తాను ఈ విషయం ప్రస్తావించగలనని ఆయన అన్నారు. ఎట్టిజాప్యంలేకుండా ఈసమస్యను పరిష్కరించవలసిందిగా శ్రీ కామరాజ్‌ను తాను కోరగలనన్నారు.

ఇటీవల జరిగిన పరిణామాల దృష్ట్యా ఈ విషయంపై ప్రధానికి ఒక విజ్ఞప్తిని సమర్పించగలనన్నారు. ప్రధానితోను, కాంగ్రెస్ అధ్యక్షునితోను చర్చించిన అనంతరం బహుశా ఈ నెల అఖరువారంలో ఆ ప్రాంతాలలో పర్యటించగలనన్నారు

ఇండోనీసియా ఆర్థికాభివృద్ధి

కొత్త ప్రభుత్వం ప్రాధాన్యమీయగలదని సుహార్తో ప్రకటన

సింగపూర్, ఏప్రిల్ 4—కొత్తగా ఏర్పాటైన ఇండోనీసియా ప్రభుత్వం తన శక్తి సామర్థ్యాలను నిరూపించుకొనడానికి అవకాశ మివ్వాలని ఇండోనీసియా విదేశాంగ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ సుహార్తో నిన్న చెప్పినట్టు రేడియో జకార్తా ప్రకటించింది.

ఇండోనీసియాలో ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకొనడానికై అధికోత్పత్తికి ప్రాధాన్య మివ్వాలనుకూడా సుహార్తో అన్నారు.

ఇండోనీసియా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచే తృతీయ ప్రభుత్వం మొదటి తన దృష్టిని కేంద్రీకరించిందని ఆయన చెప్పారు.

ఘనా కొత్తప్రభుత్వానికి రష్యా నిరసన

లండన్, ఏప్రిల్ 4— ఘనాలోని సోవియెట్ రాయబార కార్యాలయం అధికారులను, ఇంకా ఘనాలోని పెక్కుమంది రష్యన్‌లను బహిష్కరించినందుకు సోవియెట్ యూనియన్ ఘనాకు నిరసన తెలిపిందని మాస్కో రేడియో ప్రకటించింది.

ఘనా రేడియో, టెలివిజన్, పత్రికలు సాగించే దుష్ప్రచారాన్ని ఆపు చేయాలని సోవియెట్ ప్రభుత్వం హెచ్చరించినట్టు అక్రాలోని సోవియెట్ రాయబార కార్యాలయం నుంచి వార్త వచ్చినదని కూడా మాస్కో రేడియో ప్రకటించింది.

గత నెలలో ఎన్క్రుమా పతనం తర్వాత కొత్త ఘనా ప్రభుత్వం సుమారు 200 మంది రష్యన్‌లను దేశంనుంచి బహిష్కరించింది. వారిలో దౌత్యవిధానాలు, సాంకేతికనిపుణులు ఉపాధ్యాయులు, వ

శ్రీమతి ఇందిరాగాంధి ఢిల్లీ పునరాగమనం

విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ ప్రభృతుల ఘనస్వాగతం

తన విదేశ పర్యటనపై పార్లమెంట్‌లో త్వరలో ప్రకటన చేయగలనని భారత ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3—

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పారిస్, వాషింగ్టన్, లండన్, మాస్కోల పర్యటనను ముగించుకుని నేటి రాత్రి రాజధానికి తిరిగి వచ్చారు.

శ్రీమతి ఇందిర ప్రయాణం చేసిన రష్యన్ ఇల్యూషిన్ విమానం ఇంధనం నింపుకునే నిమిత్తం తాష్కెంట్‌లో 70 నిమిషాలసేపు ఆగింది.

భారత ప్రధాని అర్ధ రాత్రివేళ వచ్చినప్పటికీ, విమానాశ్రయంవద్ద అనేకమంది స్వాగతం చెప్పారు.

స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చినవారిలో ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్, కేంద్ర మంత్రులు కొంతమంది పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ ఉన్నతోద్యోగులు వున్నారు.

శ్రీమతి ఇందిర పత్రికలవారితో మాట్లాడుతూ తన పర్యటన సందర్భంలో మన దేశానికి గల అనేక మంది మిత్రులను కలుసుకున్న తర్వాత స్వదేశానికి తిరిగివచ్చినందుకు సంతసిస్తున్నానని వారు ఇకముందు కూడా సన్నిహిత మిత్రులుగానే వుండగలరని తాను ఆశిస్తున్నా అన్నారు.

తన విదేశపర్యటనపై పార్లమెంటులో సాధ్యమైనంత త్వరలో ప్రకటన చేయగలనని ఆమె చెప్పారు.

తాష్కెంట్ ఒప్పందం లక్ష్యాలు వమ్ము కాకుండావుండే నిమిత్తం, పాక్‌నాయకులతో సంప్రతింపులు జరపగలమని సోవియెట్ నాయకులు మీకు సూచించారా అని విలేకరులు ప్రధాన మంత్రిని ప్రశ్నించారు.

ఇండో-పాక్ సంఘర్షణ సమయంలో ఇండియాకు నిలివేసిన సహాయాన్ని అమెరికా తిరిగి ప్రారంభిస్తున్నదా అని మరొక విలేకరి ప్రశ్నించారు.

శ్రీమతి ఇందిర సమాధానమిస్తూ, ఈ విషయాలన్నీ పార్లమెంటులో తప్పక ప్రస్తావనకు రాగలవని, వీటిపై ఒక ప్రకటన చేయగలనని చెప్పారు.

లూనా-10 చంద్రమండలం కక్ష్యలో ప్రవేశం

మాంచెస్టర్, ఏప్రిల్ 3 — రష్యా పంపిన లూనా 10 ఉపగ్రహం చంద్రమండలం కక్ష్యలో ప్రవేశించినట్లు జోడ్రెల్ బ్యాంకిలోని రేడియో టెలిస్కోప్‌కు వచ్చిన సిగ్నల్స్ తెలుపుతున్నవని ఖగోళశాస్త్రజ్ఞుడు సర్ బెర్నార్డ్ లావెల్ నేడిక్కడ తెలియజేశారు.

లూనా-10 రాకెట్ అనుకున్న ప్రకారం చంద్రమండలం కక్ష్యలో ప్రవేశించిందని జోడ్రెల్ బ్యాంకి పరిశోధనాలయం డైరెక్టర్ సర్ బెర్నార్డ్ లోవెల్ ప్రకటించారు.

మొట్టమొదట జోడ్రెల్ బ్యాంకి లూనా-10 రాకెట్ చంద్రమండలంలో దిగినట్టు తెలియజేసింది.

ఆ తర్వాత సర్ బెర్నార్డ్ ఒక ప్రకటన చేస్తూ తమకు కొద్దిసేపు సంకేతాలు అందలేదని, అందుకు కారణం తెలియలేదని అని తిరిగి ప్రసారంకావడం ప్రారంభమైతే కొత్త సమాచారాన్ని అందివ్వగలమని ఆశించామని తెలిపారు.

అదేవిధంగా సంకేతాలు మరల ప్రారంభమయ్యాయని, అని రాకెట్ చంద్రమండలం చెనుకవైపున వుండగా ప్రసారమైన సంకేతాలు కావచ్చునని ఆయన అన్నారు.

ఈ కారణాలవల్ల రష్యన్ కొత్త రాకెట్ చంద్రమండలం కక్ష్యలో ప్రవేశించినట్టు ధ్రువపరిచని ఆయన చెప్పారు.

పశ్చిమ జర్మనీలోని బోచుమ్ రోదసీ పరిశోధనాలయంవారు కూడా సోవియెట్ రాకెట్ నుంచి అందుతున్న సంకేతాలు అది చంద్రమండలం కక్ష్యలో ప్రవేశించినట్టు తెల్పుతున్నవని ప్రకటించారు.

లూనా-10 సాధించిన విజయాన్ని గురించి మాస్కో ఇంతవరకు మౌనంగా వున్నది. బహుశా క్రెమ్లిన్‌లో జరుగుతున్న కమ్యూనిస్టు పార్టీ మహాసభలో దేవ ఈ విషయమై ప్రకటన చేయవచ్చు.

ఇండియా చతుర్థప్రణాళిక పథకాలు

కోసిగిన్‌తో ఇందిరా గాంధి చర్చలు

మాస్కో, ఏప్రిల్ 3— ఇండియా చతుర్థ ప్రణాళిక అవసరాలను గురించి భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్‌లు జరిపిన సంభాషణలలో ప్రముఖంగా చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది.

ఇద్దరు నాయకులు నిన్నరాత్రి గంటన్నర సేపు, నేటి ఉదయం 75 నిమిషాలసేపు సంభాషణలు జరిపారు.

సోవియెట్ ప్రతినిధివర్గమొకటి త్వరలో ఇండియా వెళ్ళగలదని ఇండియాకు రష్యా అందజేసే సహాయంపై చర్చించే నిమిత్తం భారత ప్రతినిధివర్గం వచ్చే మేనెలలో రష్యా సందర్శించగలదని భావిస్తున్నారు. ఈ చర్చలు సఫలమైతే భారత ఆహార శాఖ మంత్రి రష్యావచ్చి ఒప్పందంపై సంతకాలుచేస్తారు. ప్రస్తుతానికి రష్యా అయిదు వ్యవసాయ క్షేత్రాలకు వ్యావసాయక కరికరాలను బహుమతిగా అందజేయగలదని తెలుస్తున్నది.

సోవియెట్ ప్రధాని కోసిగిన్ ఆకరాలు కాలంలో ఇండియా సందర్శించగలరని కూడా తెలియవచ్చింది.

గుంటూరుజిల్లాలో శ్రీ లచ్చన్న పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 4—

రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ లచ్చన్న అయిదు నుంచి ఎనిమిదవ తేదీ వరకు గుంటూరు, బాపట్ల మేదరమెట్ల చిలకలూరిపేట, తెనాలి వర్యటిస్తారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో ఆయా నియోజకవర్గాలకు పార్టీ అభ్యర్థుల విషయమై స్థానిక శాఖలతో చర్చలు జరుపుతారు.

1966 మార్చి 12వ తేదీతో అంతమైన వారంలో 19 పారిశ్రామిక సంస్థలకు వివిధ రకాల లైసెన్సులు మంజూరైనవని న్యూఢిల్లీ వార్త

ఆర్. టి. సి. సిబ్బందికి కనీసబోనస్

శ్రీ వి. బి. రాజు సూచనకు వర్కర్స్ యూనియన్ సమ్మతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 4— ఆర్ టి సి జాతీయ వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు ఆర్. టి. సి చైర్మన్ శ్రీ వి. బి. రాజును కలుసుకుని కనీస బోనస్ చెల్లించ గలరని, వేతన సంఘాన్ని నియమించగలమని ఆయనచేసిన సూచనను యూనియన్ ఆమోదించినట్టు తెలిపారు.

వేతనాలు సవరించేలోగా కనీస బోనస్‌కు సమానమైన 10 లక్షల రూపాయలను తాత్కాలిక సహాయంగా ప్రతి నెలా పంచిపెట్టాలని ఆయన సూచించారు.

దీనివల్ల ప్రతి,పనివానికి అతని స్కేలును బట్టి అయిదు నుంచి పదిహేను రూపాయల వరకు సహాయం లభించగలదన్నారు.

తాత్కాలిక సహాయం విషయాన్ని వరించి ఈ నెలాఖరులోగా నిర్ణయం గైకొనడానికి శ్రీ రాజు హామీ ఇచ్చారు.

హిందుస్తాన్ షిప్‌యార్డు చైర్మన్‌తో వేతనాల హెచ్చింపు, కరవుభత్యం సవరింపు విషయాలపై చర్చించడానికై శ్రీ జగన్నాథరావు నేడు బయలుదేరి ఢిల్లీకెళ్ళారు.

రాయలసీమ ఎం.ఎల్.ఎల విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

ఆదేశించాలని ఈ సమావేశం వారు అభ్యర్థించారు.

ప్రభుత్వం నూకలను సేకరించి జిల్లాలకు సరఫరా చేయాలని, జమనివారణ గ్రాంటులకు సహాయ కార్యక్రమాలపై ఖర్చుచేస్తున్న జిల్లాలకు అదనపు గ్రాంట్లు ఇవ్వాలనికూడా ఈ సమావేశం కోరింది

రాయలసీమ జమనివారణకు సంబంధించిన వివరాలను సేకరించడానికి శ్రీ సి. బాలిరెడ్డి అధ్యక్షత క్రింద ఈ సమావేశంలో ఒక కమిటీని నియమించారు. ఈ ప్రతిపాదనలను గురించి చర్చించడానికి మే ఆఖర వారంలో అనంతపురంలో మహాసభ జరుగుతుంది.

ఈ కమిటీలో సభ్యులు శ్రీయుతులు జి. సి వెంకన్న, ఎల్ చెన్నప్పరెడ్డి. జి. వి. చంద్రశేఖరరెడ్డి, చెన్నా బాలిరెడ్డి, ఎం. లక్ష్మీకాంత రెడ్డి, ఎస్. జయరాజు, వి వి. రామలింగారెడ్డి.

ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

రాజ్యసభలో 59 మంది కొత్త సభ్యులచే ప్రమాణ స్వీకారం

—అయిదుగురు మంత్రులతో సహా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

నేడు రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారాలు చేసినవారిలో కేంద్ర మంత్రులు శ్రీయుతులు చాగ్లా, సంజీవరెడ్డి, అశోక మెహతా, జి ఎస్. పాఠక్, ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ వున్నారు.

నేడు మొత్తంమీద 59 మంది సభ్యులు ప్రమాణ స్వీకారాలు చేశారు.

వీరిలో అయిదుగురు నామినేటెడ్ సభ్యులు మిగతావారందరూ ఇటీవల ఎన్నికలలో గెలుపొందినవారు.

వివిధ ప్రాంతాలకు చెందిన సభ్యులు విభిన్న భాషలలో ప్రమాణస్వీకారాలు చేశారు హిందీ, ఇంగ్లీషు, తెలుగు, తమిళం, ఒరియా, మరాఠీ, పంజాబీ, ఉర్దూ, బెంగాలీ భాషలలో ఈ ప్రమాణ స్వీకారాలు జరిగాయి.

ప్రమాణ స్వీకారాలతర్వాత ప్రతి సభ్యునితోను చైర్మన్ కరచాలనం చేశారు.

కొత్త సభ్యులకు చైర్మన్ డాక్టర్ జాకిర్‌హుస్సేన్ స్వాగతం చెబుతూ రాజ్యసభ సభ్యత్వం సభ్యులకు కొంత హక్కును, అధికారాన్ని కల్పిస్తున్నదని, దీనిని వారు సక్రమంగా వినియోగిస్తే దేశ పునర్నిర్మాణ కృషికి ఎంతో దోహదం చేకూరగలదని అన్నారు.

మనది స్వేచ్ఛాయుతమైన సమాజమని, మన పార్లమెంటుకి విధానం ఎవరి యిష్టం వచ్చిన ప్రతినిధులను వారు పంపడానికి అవకాశాలిస్తుందని, అయితే ఆ ప్రతినిధులు తమ తమ నియోజక వర్గాలకు తగినవారుగా నిరూపించుకొనవలని వున్నదని అన్నారు.

రాజ్యసభకు సభ్యులు హుందాతనంగాను, ప్రయోజనకరంగాను వ్యవహరిస్తున్నారన్న ప్రతిష్ఠ వున్నదని ఆయన చెబుతూ, సభలో నిష్పక్షపాతంగా చర్చలు జరపడం ద్వారా ప్రజలకు మేలే చేకూర్చడానికి ఎంతైనా అవకాశాలున్న వన్నారు.

ఇక ముందు కూడా సభ్యుల నుంచి ఈ సహకారం కోసం తాను ఎదురు చూస్తానని ఆయన అన్నారు.

రోడ్డురవాణా, విద్యుచ్ఛక్తి కార్మికులకు వేజ్‌బోర్డు

త్వరలో నియమించనున్నట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ వెల్లడి

కాన్పూర్, ఏప్రిల్ 3—రోడ్డు రవాణా, విద్యుచ్ఛక్తి కార్మికులకు వేతన నిర్ణాయక సంఘాన్ని ఈ నెలలో నియమించగలమని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు.

హరిజన సమ్మేళనంలో ప్రసంగిస్తూ పారిశుద్ధ్యం పనివారి సక్షేమం, వేతనాలు మొదలైన అంశాలను పరిశీలించడానికి అఖిల భారత స్థాయిలో ఒక విచారణ సంఘాన్ని నియమించనున్నట్టు కూడా ఆయన తెలియజేశారు.

హెచ్. ఎం. ఐ. అధ్యక్షపదవికి శ్రీమతి ఇందిర అంగీకారం

డార్జిలింగ్, ఏప్రిల్ 4—హిమాలయన్ మౌంటనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు అధ్యక్షురాలుగా వ్యవహరించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అంగీకరించారని ప్రిన్సిపాల్ కర్నల్ బి ఎస్. జస్వాల్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

కోరం నిబంధనలు

(1 వ పేజీ తరువాయి)

సభ్యులు తమకున్న ఇతర ముఖ్యమైన పనులను విడిచిపెట్టి సభకు హాజరై కూర్చుని ఒకరినొకరు చెప్పేది విధిగా వినాలనడం సబబు కాదన్నారు.

మన దేశానికి స్వాతంత్ర్యమివ్వడానికి రూపొందించిన "ఇండియాబిల్లు"ను 12మంది సభ్యులు మాత్రమే హాజరైన బ్రిటిషు కామన్సు సభ ఆమోదించినదని ఆ సందర్భంలో కోరం సమస్యను ఎవరూ లేవనెత్తలేదని శ్రీ సిన్హా పేర్కొన్నారు. కాని మన లోకసభలో మాత్రం ఈ పట్టింపు కలదని కోరం నిర్వహణలో సభలోని అన్ని పక్షాలవారు సహకరించాలని ఆయన చెప్పారు.

ప్రభుత్వ వైఖరి ఏకపక్షంగా నిమిత్తం విదేశాలకు పంపే పార్లమెంటరీ ప్రతినిధి వర్గాలలో సభ్యులను తీసుకొనడంలో ప్రభుత్వానికి పూర్తి స్వేచ్ఛకలదన్న వాదాన్ని ఆయన బలపరచారు.

పాకిస్తాన్ దురాక్రమణ సందర్భంలో భారత ప్రభుత్వం విదేశాలకు పంపిన ప్రతినిధివర్గాలలో ప్రతిపక్షాలవారికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వలేదన్న విమర్శకు మంత్రి సమాధానమిస్తూ ఈ ప్రతినిధివర్గాలలో సభ్యులుగా వెళ్ళడానికి కొంతమంది ప్రతిపక్ష సభ్యులు నిరాకరించారని తెలియజేశారు.

గత యేడాదిన్నర విదేశాలకు వెళ్ళిన పార్లమెంటరీ ప్రతినిధివర్గాలు తమ కర్తవ్యాన్ని చక్కగా నిర్వర్తించినట్టు సమాధానం చేరిందన్నారు.

ఇండియా పర్యటనకు జాన్సన్, కోసిగిన్, విల్సన్‌ల సమ్మతి

శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3—ఇండియా సందర్శించవలసిందిగా తాను ప్రెసిడెంట్ జాన్సన్, కోసిగిన్, విల్సన్‌లను కోరానని అందుకు వారు అంగీకరించారని, అయితే వారి పర్యటనలకు తేదీలను నిర్ణయించలేదని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ చెప్పారు.

బ్రిటిష్ ప్రధాని విల్సన్ అక్టోబర్‌లో ఇండియా రావచ్చునని, అయితే ఖచ్చితమైన తేదీ నిర్ణయం జరగలేదని ఆమె అన్నారు.

ప్రెసిడెంట్ డిగాల్ కూడా ఇండియా వస్తారా అని ప్రశ్నించగా "ఆయన కూడా మనతో ఉండగలరని నేను ఆశిస్తున్నాను" అని శ్రీమతి ఇందిర బదులుచెప్పారు.

అయూబ్‌కు సందేశం

తాను లాహోర్ మీదుగా వస్తుండగా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు ఒక సందేశం పంపానని, అయూబ్‌ఖాన్ దానికి సమాధానమిచ్చారని ఆమె తెలియచేశారు.

ఇండో-పాకిస్తాన్ సమాఖ్య

జాతీయ సమైక్యానికి తోడ్పడగలదని ఎస్. ఎస్. పి అధ్యక్షుని సూచన

కోట, ఏప్రిల్ 3— జాతీయ సమైక్య సాధన కృషిని త్వరితం చేయడానికి తోడ్పడే నిమిత్తం ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సమాఖ్యను ఏర్పాటు చేయాలని సంయుక్త సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. జోషి నేడు సూచించారు.

ఈ సమాఖ్య ప్రతిపాదన అవరణలో పెట్టడం నుంచి కాదని తనకు తెలుసునని ఆయన అన్నారు. అయితే దీనివల్ల ఎట్టిపరిస్థితులలోనూ జాతీయ సమైక్యానికి అడ్డు తొడ్డగలదని శ్రీ జోషి తెలియజేశారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ వార్షిక మహాసభకు అధ్యక్షతవహిస్తూ ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో కశ్మీర్‌పైగాని మరే ఇతర సమస్యపైనగాని ఇండియా, పాకిస్తాన్‌లమధ్య వివాదం యుద్ధం ద్వారా పరిష్కారంకాదని శ్రీ జోషి ఉద్ఘాటించారు. ఇండియా, పాకిస్తాన్‌లమధ్య యుద్ధం, శాంతి సమస్య మూలకారణాన్ని - కృతిమమైన విభజన తొలగిపోవడం మాత్రమే పరిష్కారం కాగలదని శ్రీ జోషి ఉద్ఘాటించారు.

ప్రస్తుత పరిస్థితులలో ఇండియాను బలవంతమైనదిగా రూపొందించడం సాధ్యపడదని ఆయన అన్నారు, సెక్యులరిజం, ప్రజాస్వామ్యం, సోషలిజం ప్రాతిపదికపై మాత్రమే అది సాధ్యమని ఆయన అన్నారు

నిజమైన సోషలిస్టు సమానత్వం సిద్ధాంతాలపై మనిషిని, మనిషిని పరదీసే ఈ తారతమ్యాలను తొలగించాలని ఆయన అన్నారు. మన ప్రజలలో కోట్లాది మంది ఈ నాటికి కూడా వెనుకబడిన వారుగానే పరిగణింపబడుతున్నారని ఆయన అన్నారు.

కేవలం ఒక కులంలో జన్మించిన పలితంగా కోట్లాది ప్రజలు ఈ నాటికి కూడా సాంఘిక అన్యాయానికి గురిఅవుతున్నారని శ్రీ జోషి చెప్పారు.

మిజో జిల్లాలో ప్రశాంత పరిస్థితి

అస్సాం ప్రభుత్వ కార్యదర్శి వివరణ

షిల్లాంగ్, ఏప్రిల్ 3—మిజోకొండజిల్లాలో మొత్తంమీద మామూలు పరిస్థితి తిరిగి నెలకొన్నది.

ఈ విషయాన్ని అస్సాం ప్రభుత్వం కార్యదర్శి శ్రీ ఎ. ఎన్. కిద్వాయ్ వెల్లడిస్తూ అయిజాల్-సైరంగ్ రోడ్డుపైగత బుధవారం నాడు ఆకస్మికంగా జరిగిన సంఘర్షణలో భారత రక్షణ దళాలకు చెందిన అయిదుగురు మరణించారని వచ్చిన వార్తలను ఖండించారు.

అయిజాల్‌జిల్లాలో మామూలు పరిపాలనను తిరిగి ప్రవేశ పెట్టడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి అక్కడ అధికారులతో చర్చలు జరిపి రెండురోజుల క్రితమే శ్రీ కిద్వాయ్ ఇక్కడకు వచ్చారు. అందజేసే ఋణాలలో కొంతభాగాన్ని వస్తు రూపంలో తిరిగి వసూలుచేసుకునే పద్ధతికి సంపన్న దేశాలు అంగీకరించాలని, కాని [illegible] అభ్యంతరాలు [illegible] అని [illegible] చెప్పారు.

[illegible] వస్తువులలో [illegible] తగ్గించాలన్న విషయమై బడుగు, సంపన్నదేశాల మధ్య ఉన్నతి స్థాయిలో సంప్రతింపులు జరగాలని శ్రీ షా పోక్కి చెప్పాము.

ఆసియా అభివృద్ధి బ్యాంకి స్థాపన అద్భుత కార్యమని అభివర్ణిస్తూ, బ్యాంకి పెట్టబడులకు సంపన్న దేశాలు ఉదారంగా తోడ్పడినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆసియా దేశాలు స్వయం కృషిద్వారాను, పరస్పర సహాయిక విధానంద్వారాను అభివృద్ధి సాధించాలని విజ్ఞప్తి చేశారు.

రష్యాకు విజ్ఞప్తి

ఆసియా అభివృద్ధి బ్యాంకిలోచేరి, పెట్టు [illegible] శ్రీ షా [illegible] యిగురకు విజ్ఞప్తి చేశారు.

సమావేశానంతరం ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ ఆసియా అభివృద్ధి బ్యాంకి, ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధికి ప్రపంచ బ్యాంకి నిర్వహిస్తున్న పాత్రను ఏ రూపంలోను తగ్గించదని స్పష్టం చేశారు. పైగా ప్రపంచ బ్యాంకి పాత్ర ఇనుమడించగలదన్నారు

తూర్పు పాకిస్తాన్‌లో చైనాచే రాకెట్ స్థావరాలు

మనకు సమాచారంలేదని శ్రీ స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 — తూర్పు పాకిస్తాన్‌లో రాకెట్‌స్థావరాల నిర్మాణానికి చైనాకు అనుమతి లభించిన విషయమై మనకు సమాచార మేదీ అందలేదని విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు లోకసభలో చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందాన్ని సోవియెట్ యూనియన్ అతిక్రమించినట్టు గత సంవత్సరం అమెరికా రష్యాల మధ్య ఏర్పడినవివాదాన్ని గురించిన ప్రశ్నకు స్వర్ణసింగ్ సమాధానమిస్తూ సోవియెట్ యూనియన్‌తో చర్చలు జరిపిన తర్వాత అది అతిక్రమణలు జరుపలేదని అమెరికాకు విశ్వాసం కుదిరినదన్నారు.

కాన్పూర్‌లో ఎరువుల ఫ్యాక్టరీ

నిర్మాణానికి బ్రిటిష్ సంస్థకు లైసెన్సు మంజూరు

లండన్, ఏప్రిల్ 3— కాన్పూరులో మూడుకోట్ల రూపాయల ఖర్చుతో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించడానికి ఇంటర్నేషనల్ కెమికల్ ఇండస్ట్రీస్ అనే కంపెనీకి భారత ప్రభుత్వం లైసెన్సు మంజూరు చేసిందని ఈ కంపెనీ నేడిక్కడ ప్రకటించింది.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణం 1969కి పూర్తి అవుతుంది. ప్రథమ దశలో ఈ ఫ్యాక్టరీ మూడు లక్షల టన్నుల అమోనియా ఉత్పత్తి చేస్తుంది, ఈ అమోనియాలో చాలభాగాన్ని 450 వేల టన్నుల యూరియా ఎరువులను తయారు చేయడానికి వినియోగిస్తారు.

తెలంగాణా వెనుకబడిన కులాల యువజన సదస్సు

మే రెండవ వారంలో జరపడానికి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 4 — తెలంగాణా వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల యువజన సదస్సు మే రెండవ వారంలో జరుగుతుంది.

ఈ సదస్సును ప్రారంభించ వలసిందిగా కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్యను ఆహ్వానించారు. సభకు అధ్యక్షత వహించవలసిందిగా సాంకేతికాభివృద్ధిమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యను ఆహ్వానించారు.

ఈ మేరకు నిన్న ఇక్కడ శ్రీ ఎన్. సోమన్న అధ్యక్షతన జరిగిన తెలంగాణా వెనుకబడినతరగతుల షెడ్యూల్డ్ కులాల యువజనసదస్సు ఈనిర్ణయం తీసుకొన్నారు.

ఈ సదస్సు ఏర్పాట్లు విషయాలలో సహకరించవలసిందిగా రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి, సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి ఎ. ఎస్ సరోజిని, మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీలను కోరాలనికూడా ఈసమావేశం నిర్ణయించింది.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడుగా శ్రీ చదలవాడ పిచ్చయ్యను. కార్యదర్శిగా శ్రీ ఎన్. సోమన్నను ఎన్నుకొన్నారు.

బడుగు దేశాల ఎగుమతులకు ఇతోధిక ప్రోత్సాహం

—సంపన్నదేశాలకు మనుభాయ్ షా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

బడుగుదేశాల వస్తువులను అభివృద్ధిచెందిన దేశాలు ఇతోధికంగా దిగుమతి చేసుకుని, తమ మార్కెట్‌లలో ప్రవేశించడానికి అనుమతించాలని నేడిక్కడ సమాప్తమైన ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థికాభివృద్ధి సంస్థ 22వ సమావేశంలో చైర్మన్ శ్రీ మనుభాయ్ షా విజ్ఞప్తిచేశారు.

బడుగుదేశాలతో సంపన్నదేశాల వాణిజ్యంతోపాటు సహాయం కూడా పెరగనంతవరకు గెట్టింపులలో లోటుపాట్లు సమస్య ఎప్పుడూ వుంటూనే వుంటుందని ఆయన అన్నారు.

వచ్చే "ఇకేఫ్" సమావేశాన్ని 1967 లో టోక్యోలో జరపాలని జపాన్ ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని ఈ సమావేశం అంగీకరించింది.

బడుగుదేశాలపురోగతి నిమిత్తం సంపన్న దేశాలు తమ జాతీయాదాయంలో నూటికి రెండువంతుల మేరకు కేటాయించి సహాయం చేయాలని ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాన్ని తు. చ. తప్పక అమలు జరిపితే బడుగుదేశాలు చాలవరకు అభివృద్ధి సాధించడానికి అవకాశమేర్పడుతుందని శ్రీ మనుభాయ్‌షా పేర్కొన్నారు.అయితే ఒక్క ఆర్థిక సహాయం మాత్రమే బడుగుదేశాల పురోగతికి శరణ్యం కాదని. బడుగుదేశాలకు ఎగుమతులలో కొంతభాగాన్ని వస్తు రూపంలో తిరిగి వసూలుచేసుకునే పద్ధతికి సంపన్న దేశాలు అంగీకరించాలని. కాని [illegible] అభ్యంతరాలు [illegible] అని [illegible] చెప్పారు.

[illegible] వస్తువులలో [illegible] తగ్గించాలన్న విషయమై బడుగు, సంపన్నదేశాల మధ్య ఉన్నతి స్థాయిలో సంప్రతింపులు జరగాలని శ్రీ షా పోక్కి చెప్పాము.

ఆసియా అభివృద్ధి బ్యాంకి స్థాపన అద్భుత కార్యమని అభివర్ణిస్తూ, బ్యాంకి పెట్టబడులకు సంపన్న దేశాలు ఉదారంగా తోడ్పడినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆసియా దేశాలు స్వయం కృషిద్వారాను, పరస్పర సహాయిక విధానంద్వారాను అభివృద్ధి సాధించాలని విజ్ఞప్తి చేశారు.

రష్యాకు విజ్ఞప్తి

ఆసియా అభివృద్ధి బ్యాంకిలోచేరి, పెట్టు [illegible] శ్రీ షా [illegible] యిగురకు విజ్ఞప్తి చేశారు.

సమావేశానంతరం ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ ఆసియా అభివృద్ధి బ్యాంకి, ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధికి ప్రపంచ బ్యాంకి నిర్వహిస్తున్న పాత్రను ఏ రూపంలోను తగ్గించదని స్పష్టం చేశారు. పైగా ప్రపంచ బ్యాంకి పాత్ర ఇనుమడించగలదన్నారు

ఇందిర, అయూబ్‌ల పరస్పర శుభాకాంక్షలు

మాస్కోనుంచి ఢిల్లీ వస్తున్న సందర్భంలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

మాస్కో నుంచి ఇండియాకు తిరిగివస్తున్న సందర్భంలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పాకిస్తాన్ భూభాగంపైగా ప్రయాణం చేశారు ఆ సందర్భంలో శ్రీమతి ఇందిర, ప్రెసిడెంట్ అయూబ్ పరస్పర శుభాకాంక్షల సందేశాలు పంపుకున్నారు.

మాస్కోనుంచి ఢిల్లీ వెళ్ళే సందర్భంలో నేను పాకిస్తాన్ భూభాగం పైగా ప్రయాణం చేస్తున్నాను. మీకు, మీ దేశప్రజలకు భారతీయుల శుభాకాంక్షల సందేశాన్నిస్తున్నాను ఇండియా, పాకిస్తాన్‌లు స్నేహసంబంధాలతో శాంతియుతంగా పరిఢిల్లాలన్నది మా ప్రగాఢ వాంఛ అని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు ఇందిర పంపిన సందేశంలో పేర్కొన్నారు.

"మీరు అందచేసిన శుభాకాంక్షలకు అనేక వందనాలు మేము కూడా ఆ విధంగానే మా హృదయపూర్వక శుభాకాంక్షలను అందచేస్తున్నాము. మన ఉభయ దేశాల మధ్య [illegible] శాంతి నెలకొనడం కన్న హరించదగిన అంశం మరొకటిలేదు. ఆ లక్ష్యసాధనకు మేము కృషి చేస్తాము" అని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ శ్రీమతి ఇందిరాగాంధికి అందచేసిన సందేశంలో పేర్కొన్నారు.

కోసిగిన్‌తో చర్చలపట్ల సంతృప్తి

"తమతో జరిపిన చర్చలు ప్రయోజనకరంగా వున్నాయి. ఈ విధంగా సంబంధాలను కొనసాగించడాన్ని నేనుకోరుకున్నాను." అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సోవియెట్ ప్రధాని కోసిగిన్‌తో చెప్పారు.

సోవియెట్ సరిహద్దుల నుంచి సందేశం

మేము తాష్కెంట్ నుంచి ఇప్పుడే బయలు దేరాము. త్వరలోనే సోవియెట్ భూభాగాన్ని వదలి వెడుతున్నాము.

ఇండో-సోవియెట్ స్నేహ సంబంధాల ప్రత్యేక అంశాలను తాష్కెంట్ స్మృతిపథానికి తెస్తున్నది. తాష్కెంట్ ప్రకటనకు మీరు చేసిన నిర్విరామకృషి పేర్కొనదగినది. ఆ ప్రకటనకు మేము కట్టుబడి వుంటాము

మాస్కోలో నాపట్ల చూపిన ఆదరణకు కృతజ్ఞత. మన చర్చలు నిర్మాణాత్మక వైఖరిలో సాగాయి.

ఈ చర్చలు ప్రయోజనకరమైనవిగా నాకు గోచరించాయి. ఈ సంవత్సరం తదుపరి భాగంలో మీ దంపతులను భారతదేశానికి ఆహ్వానిస్తున్నందుకు నాకు చాలా ఆనందదాయకంగా వుంది. భారత ప్రజల తరపున సోవియెట్ ప్రజలకు, మీకు శుభాకాంక్షల సందేశాన్నిస్తున్నాను.

కోసిగిన్ - ఇందిర చర్చలు

తాను సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్‌తో జరిపిన సంభాషణలు స్నేహ, సుహృద్భావ వాతావరణంలో జరిగినవని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తెలియజేశారు.

ఇండియా, రష్యాలకు పరస్పరం ఆసక్తి దాయకమైన సమస్యలపై తాము చర్చించామని, తాష్కెంట్ ప్రకటన, వియత్నామ్, ఇండో - సోవియెట్ సహకారం

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ కామరాజ్‌తో శ్రీ జి.ఎల్. నందా భేటీ

బిస్టర్ సంఘటనలను గురించి చివరి చిన్నట్టు వార్త

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 — హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో కలుసుకొన్నారు. 30 నిమిషాలపాటు జరిగిన ఈ సమావేశంలో అస్సాం బిస్టర్ సంఘటనలు జరిగిన తీరుపట్టనలను, మిజోకొండ జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితులను గురించి చర్చించినట్టు తెలుస్తున

వరంగల్లులో పోస్టు గ్రాడ్యుయేట్ కాలేజి

నాలుగవ ప్రణాళికలో స్థాపించనున్నట్టు ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడి

కరీంనగర్, ఏప్రిల్ 4 —

వరంగల్లు ప్రాంతంలో విద్యాసౌకర్యాలను పెంపొందించే నిమిత్తం నాలుగవ ప్రణాళికా కాలంలో వరంగల్లులో ఒకపోస్టు గ్రాడ్యుయేట్ కళాశాలను స్థాపించడానికి ప్రభుత్వం తలపెట్టినట్టు ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నిన్న ఇక్కడ వెల్లడించారు.

అ పోస్టుగ్రాడ్యుయేట్ కళాశాలలో సకల రీతిన్నిపోతర్యాలు కల్పించబడతాయని ఆయన చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో ప్రైవేట్ కళాశాలలకు తెలంగాణా ప్రాంతీయ సంఘం మంజూరుచేసిన 20 లక్షల రూపాయల గ్రాంట్‌ను ప్రభుత్వం త్వరలోనే విడుదల చేస్తుందని అన్నారు.

విద్యాసంస్థలను, పరిశ్రమలను సూతనంగా స్థాపించడానికి ప్రజల కృషి అవసరమని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

ప్రైవేట్ యాజమాన్యంలోవున్న పాఠశాలలు, కళాశాలల నిర్వహణ చాలాఉత్తమంగా వున్నదని, విద్యార్థులవిద్యాభ్యాసంపై ఉపాధ్యాయులు, యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధవహించడమే ఇందుకు కారణమని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినసమ్మట రాష్ట్రంలో వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలో విద్యా సౌకర్యాల విస్తరణ శీఘ్రంగా జరుగుతున్నదని ఆయన చెప్పారు. అయితే పరిశ్రమల రంగంలో తెలంగాణా ప్రాంతం అంతగా అభివృద్ధి చెందలేదని అన్నారు.

జమ్మికుంటలోని దియోడ్రస్ కళాశాల ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ మంత్రి శ్రీ చెన్నారెడ్డి పై విధంగా అన్నారు. జమ్మికుంటకు ఈ సంవత్సరంలో రక్షిత నీటి సరఫరా పథకం లభ్యం కాగలదని జమ్మికుంట ప్రజలకు శ్రీ చెన్నారెడ్డి హామీ నిచ్చారు.

ఈ సభకు శ్రీ కె. వి. నారాయణ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కృష్ణశాస్త్రి కవితా ప్రతిభ

వారి గేయాలను ఇంగ్లీషులోకి అనువదించాలని విజయవాడ సన్మాన సభలో సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 4 — మొన్నటినుంచి ఇక్కడ జరుగుతున్న బ్రహ్మసమాజం సభల సందర్భంగా నిన్న తిరుపతి మహాకవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రికి సన్మానం జరిగింది.

శ్రీ జి. ఎల్. చందావర్కార్ సభకు అధ్యక్షత వహించారు. ఆయన భగవత్ప్రార్థన చేశారు.

శ్రీ కంఠంపాటి తరకం స్వాగతం చెప్పారు. శ్రీ నాభి జగన్నాథరావు శ్రీ కృష్ణశాస్త్రికి సూతన వస్త్రాలు సమర్పించారు.

శ్రీ కందుకూరి రామభద్రరావు ప్రసంగిస్తూ, శ్రీ కృష్ణశాస్త్రి కవితావైభవాన్ని ప్రశంసించి ఆయన ఒక మహాశిల్పియని, శిల్పి ప్రావీణ్యంతో ఆయన మధుర గేయాలను సృష్టించారని, ఆ గేయాలు సరసరాన్ని స్పందింపచేస్తాయన్నారు.

శ్రీ చెళ్ళపిళ్ళ సీతారామశాస్త్రి ప్రసంగిస్తూ, కృష్ణశాస్త్రిగారు రచించిన గేయాలను ఇంగ్లీషులోకి అనువదించాలని, వాటిని సాహిత్య అకాడమీ ప్రచురించాలని, శ్రీశాస్త్రి కీర్తనల ప్రయోజనం పొందుతున్న మనం ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించవలసి వున్నదని అన్నారు.

శ్రీ తెలికిచర్ల వెంకటరత్నం ప్రసంగిస్తూ శ్రీ కృష్ణశాస్త్రి భక్తిగీతాల ప్రతిభను వివరించారు.

శ్రీ అక్కలకోటయ్య ప్రసంగిస్తూ, శాస్త్రి కీర్తనలు ఏ విధంగా ప్రజలను రంజింపచేస్తున్నవో సోదాహరణంగా వివరించారు.

విజయవాడ ప్రార్థన సమాజం తరపున శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య పుష్పమాలను సమర్పించారు.

విజయకుమారి, సీత, అనసూయ, కుమారి సుబ్బలక్ష్మి, వి. బి. కనకదుర్గ, కృష్ణశాస్త్రి గేయాలను గానంచేశారు.

మధ్యాహ్నం రెండు గంటలనుంచి నాలుగు గంటల వరకు సమాజ కార్యక్రమాల నిర్వహణ విషయంపై చర్చలు జరిగాయి. ఈ చర్చలలో శ్రీయుతులు తెలికిచర్ల వెంకటరత్నం, ఆకురాతి చలమయ్య, ఆర్. వి. సీతారామస్వామి, పెద్దాడ వెంకట సత్యనారాయణ, ఎం. జగ్గారావు, డి. అప్పారావు ప్రభృతులు పాల్గొన్నారు.

నిన్న సాయంత్రం జరిగిన సభలో కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ప్రసంగిస్తూ, సంఘంలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి ప్రతివారు కంకణం కట్టుకోవాలన్నారు. మతం నేడు సంకుచితం అయిపోతున్నదని, విశాల దృక్పథం అవసరమని ఆయన అన్నారు.

తర్వాత మత విషయమై జరిగిన గోష్ఠిలో రెవరెండ్ ఫాదర్ గార్డన్, శ్రీ నాసరుల్లా ఖాన్, శ్రీ సూర్యనారాయణ మూర్తి ప్రభృతులు పాల్గొన్నారు.

ఫాదర్ గార్డన్ ప్రసంగిస్తూ, నాస్తిక తత్వం పెచ్చుపెరుగుపోతున్న ఈ కాలంలో దేవుడు సన్నిహితుడై వున్నాడని, ఆధ్యాత్మిక విలువల ప్రచారానికి కృషిచేయడం అవసరమని అన్నారు. క్రైస్తవ మతం చారిత్రాత్మకమైనదని ఆయన ఆ మత ప్రాశస్త్యాన్ని వివరించారు.

వివాహమహోత్సవాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 4 — శ్రీ దశమంతరావు సత్యనారాయణ కుమారుడు చిరంజీవి రామకృష్ణారావుకు కొండగంట్రేడుకు చెందిన శ్రీ పట్నాయికుని రాధాకృష్ణమూర్తి కుమార్తె సౌభాగ్యవతి శకుంతలకు గత నెల 28 వ తేదీన వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిగినది.

* * *

భీమవరం, ఏప్రిల్ 4 — ప్రముఖ వైద్యులు శ్రీ పి. వి. కేశవరావు ద్వితీయ కుమారుడు చిరంజీవి వెంకట మదుసూదన రావుకు, విశాఖపట్నం కాపురస్తులు శ్రీ మంగు వెంకట్రావు ద్వితీయ కుమార్తె సౌభాగ్యవతి కల్యాణికి అన్నవరంలో శ్రీ సత్యనారాయణస్వామి సన్నిధిన వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిగింది.

కేరళలో దాదాపు ఇరవైవేల మంది కాయిర్ ఫ్యాక్టరీ కార్మికులు 1965 వ సంవత్సరానికి మొత్తం జీతంలో ఎనిమిదిశాతాన్ని బోనస్‌గా పొందనున్నట్టు అలెప్పీ వార్త.

సహకార సంఘాల ఉద్యోగులకు వేతన నిర్ణాయక సంఘం

ఏర్పరచాలని శ్రీ వేదుల జగన్నాథరావు విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 4 — ప్రయోజనం రంగంలో నెలకొల్పిన సంస్థలుబాగా లాభాలు గడిస్తుండగా, సహకార సంస్థలకు ఎందుకు నష్టం వస్తున్నదో తగిన నిదారణ జరిపించవలసిందిగా రాష్ట్ర చేనేత పనివారల సహకార సంఘం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాథరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ బాల భారతిలో ఇటీవల జరిగిన రాష్ట్ర చేనేత పనివారల సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ ఏడవ వార్షిక సర్వసభ్య సమావేశానికి శ్రీ జగన్నాథరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కె. జి. కృష్ణమూర్తి సభ్యులకు స్వాగతం చెప్పారు.

రాష్ట్రంలో సహకార రంగంలోని ఉద్యోగులకు కనీస వేతనాలను నిర్ణయించే నిమిత్తం వేతన నిర్ణాయక కమిటీని నియమించాలని శ్రీ జగన్నాథరావు విజ్ఞప్తి చేశారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ ఇ. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

విజయవాడలో త్యాగరాజు సంగీత వారోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 4 — సద్గురు సంగీత సభ ఆధ్వర్యాన నిన్నసాయంత్రం గాంధీ నగరం హిందూ హైస్కూలులో శ్రీ త్యాగరాజ సంగీతోత్సవాలు ప్రారంభమయ్యాయి.

సభకు శ్రీ పీలంరాజు వెంకటశేషయ్య అధ్యక్షత వహించారు.

పుడ్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీ ఎస్. వి. గిరి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీరాం భీమశంకరం స్వాగతం చెప్పారు.

ఇంతకుపూర్వం శ్రీ మల్లెల సుబ్రహ్మణ్యశాస్త్రి నామ అర్చన చేశారు. తదుపరి వేద పారాయణ జరిగింది.

శ్రీ మన్నార్‌గుడి వైద్యనాథ విశ్వనాథ స్వర కచేరీ జరిగింది.

ఈ ఉత్సవాలు వారంరోజులపాటు ఇక్కడ జరుగుతాయి.

గుంటూరులో మహిళా క్లబ్ నూతన కార్యవర్గం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, ఏప్రిల్4 — స్థానిక మహిళా రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జిల్లాకలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగినది.

శ్రీమతి లీలా శ్రీనివాసాచారి అతిథులకు స్వాగతం చెప్పారు. మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నరసింహారావు బహుమతులను పంచి పెట్టారు.

సమావేశంలో ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు:- శ్రీమతి వి. లీలా శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు:- శ్రీమతి వి. శ్రీనివాసరావు, కార్యదర్శి:- శ్రీమతి టంకమూల, గేమ్స్ కార్యదర్శి:- శ్రీమతి సూర్యారావు, శ్రీమతి సంగం నాయర్, కోశాధికారి:- శ్రీమతి వి లీలా జనార్దన్.

గుడివాడ పంచాయతీ సమితిలో నిర్బంధ ప్రాథమిక విద్య

వచ్చే విద్యాసంవత్సరం నుంచి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 4 — కృష్ణా జిల్లా, గుడివాడ, నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పంచాయతీ సమితులలోను, విశాఖపట్నం మున్సిపల్ ప్రాంతంలోను వచ్చే విద్యా సంవత్సరం నుంచి 6-11 సంవత్సరాల మధ్యవయస్సుగల బాలబాలికలకు నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెడుతూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

జనగామలో డాక్టర్ వెంపటి ఉచిత నేత్ర చికిత్సాశిబిరం

జనగామ, ఏప్రిల్ 4 — సుప్రసిద్ధ నేత్ర వైద్యులు, సర్వోదయ నాయకులు శ్రీ వెంపటి సూర్యనారాయణ నేటి సాయంత్రం నేత్ర చికిత్స, శస్త్రచికిత్సల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

సభకు తహసీల్‌దార్ శ్రీ కె. వెంకటరామారావు అధ్యక్షతవహించారు. డాక్టర్ ఎన్. ఎన్. రామారావు చికిత్సా శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ శిబిరం ఒక నెలరోజులు నిర్వహింపబడుతుంది.

రవాణా పరిశ్రమ కార్మికులకు ప్రత్యేక వేతన సంఘాన్ని ఏర్పరచాలని కోరుతూ ఆదివారం నాడు కోయంబత్తూరులో జరిగిన టి. వి. ఎస్. వర్కర్స్ వార్షిక సమావేశం తీర్మానించినట్టు వార్త.

కర్నూలుజిల్లాలో మంచినీటి కొరత తీర్చడానికి కృషి

—కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, ఏప్రిల్ 4 —

కర్నూలుజిల్లా ఆలూరు తాలూకాకు చెందిన సుమారు 12 గ్రామాలలో త్రాగడానికి నీరు లారీలతో సరఫరా చేస్తున్నట్టు కలెక్టర్ శ్రీ జి ఆర్. నాయర్ మొన్న తెలియచేశారు.

త్రాగడానికి నీరు సరఫరాచేసే నిమిత్తం ప్రభుత్వం రు 25 వేలు కేటాయించినదని, మరి కొన్ని గ్రామాలలో కూడా మంచి నీటికి కొన్ని మైళ్ళదూరం పోవలసివస్తుందని శ్రీ నాయర్ తెల్పారు.

జొహరాపురం

ఆలూరుతాలూకా జొహరాపురంలో త్రాగే నీటికోసం కటకట లాడుతున్నారని పంచాయతీ అధ్యక్షులు శ్రీ డి. హనుమారెడ్డి చెప్పారు.

లారీలతో మంచినీరు సరఫరా చేసినప్పటికి, పశువులకు మాత్రంనీరుసరిగా అందడంలేదని, వచ్చే పక్షం రోజులలో మంచి నీరుకోసం మరింత కష్టపడవలసి వస్తుందని రైతులు చాల ఆందోళన చెందుతున్నారని శ్రీ హనుమారెడ్డి పేర్కొన్నారు.

డాక్టర్ పినాకిపాణికి ప్రభుత్వం సన్మానం

కర్నూలు, ఏప్రిల్ 4 — ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున స్థానిక ప్రఖ్యాత సంగీత విద్వాంసులు డాక్టర్ ఎస్. పినాకిపాణికి మొన్న సన్మానం జరిగినది. జిల్లా సహకార బ్యాంకి చైర్మన్ శ్రీ పి. కేశవరావు అధ్యక్షత వహించారు. జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఎం. ఎస్. వి. ఎస్.అవధాని శ్రీ పినాకిపాణిని గురించి, వారి సంగీత పాండిత్యాన్ని గురించి వివరించారు.

జిల్లా యువజనోత్సవం

కర్నూలు, ఏప్రిల్ 4 — కర్నూలు జిల్లా యువజనోత్సవం ఇక్కడి కోర్ట్స్ మెమోరియల్ హైస్కూల్‌లో శ్రీ టి. ఆబిద్ రహిమాన్ అధ్యక్షతన మొన్న జరిగినది. శ్రీ ఎన్. రామమూర్తి ఉత్సవాల గురించి వివరించారు. ప్రారంభంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎం. వి. ఎస్. అవధాని స్వాగతం పలికారు. స్థానిక హైస్కూల్ బాల బాలికలు ఆటల పోటీలలో పాల్గొన్నారు.

రాజకీయ బాధితులకు భూముల కేటాయింపు

గుంటూరు జిల్లా ప్రతినిధివర్గం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 4 — గుంటూరు జిల్లా రాజకీయ బాధితుల తరపున శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి నాయకత్వానగల ఒకప్రతినిధి వర్గం, ముఖ్య మంత్రికి రెవిన్యూ మంత్రికి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

ఏ విధమైన జాప్యం లేకుండా, రాజకీయ బాధితులకు భూముల్ని అప్పగించవలసిందిగా వీరు కోరారు. 6 నెలలు గాని అంతకు ఎక్కువ కాలంగా జైలు శిక్ష అనుభవిస్తేనే రాజకీయ బాధితుడుగా అర్హుడవుతాడన్న నియమాన్ని సడలించవలసిందిగాను, కనీస జైలుశిక్ష పరిమితి వుండ కూడదని ప్రతినిధివర్గం అభ్యర్థించింది.

నిజమైన దేశభక్తులకు 1942 ఉద్యమంలో అజ్ఞాత కార్యక్రమాలు నిర్వహించిన వారికి కూడా రాజకీయ బాధితులకు మంజూరయిన ప్రయోజనాలను సమకూర్చవలసిందిగా వారు కోరారు.

ప్రతినిధివర్గంలో శ్రీయుతులు కన్నెగంటి సూర్యనారాయణమూర్తి, వి. ఎల్. సుందరరావు, బి. వి సుబ్బయ్య: వై. శేషయ్య, ఆర్. రంగారావు, డాక్టర్ వనుపులేటి కృష్ణమూర్తి వున్నారు.

సొంపానపల్లివద్ద రెండు లారీలు ఢీ

డ్రైవరు మృతి: మరి నలుగురికి తీవ్ర గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, ఏప్రిల్ 4 — ఇక్కడకు సమీపంలో వున్న సొంపానపల్లి వద్ద రోడ్డుపై నిలబడి వున్న ఒక లారీని, దొడ్డగుని పట్టణం వైపుకు వెడుతున్న మరొక లారీ నిన్న ఢీకొన్న కారణంగా లారీ డ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు. మరి నలుగురికి తీవ్ర గాయాలు తగిలాయి. వీరిని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు.

డ్రైవరు నిర్లక్ష్యంగా లారీని నడుపుతుండడమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తున్నది.

12 నుంచి మైసూరులో శ్రీ కామరాజ్ పర్యటన

మైసూరు, ఏప్రిల్ 4 — అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఈ నెల 12 వ తేదీన ఇక్కడకు రానున్నారు.

రాష్ట్రంలో అయిదు రోజులపాటు శ్రీ కామరాజ్ పర్యటిస్తారు.



గుంటూరు రోటరీక్లబ్ కొత్త అధ్యక్షులు శ్రీ పి వి. నరసింహారావు

గుంటూరు రోటరీక్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

గుంటూరు, ఏప్రిల్ 4 — ఇటీవల ఇక్కడి రోటరీక్లబ్ సర్వసభ్య సమావేశం శ్రీ గుడివాడ పుల్లారావు అధ్యక్షతన జరిగినది. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గం ఎన్నికయినది: అధ్యక్షులు: శ్రీ పాలపర్తి వెంకట నరసింహారావు. ఉపాధ్యక్షులు: శ్రీ తెల్లాకుల కోటేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ శేషగిర్ల వి.ఎస్. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి: శ్రీ డి. ఆర్. సి. విజయ, కోశాధికారి: శ్రీ హెచ్. కె. కేశవమూర్తి, డైరెక్టర్లు: డాక్టర్ పెమ్మరాజు కూనయ్య పంతులు, శ్రీయుతులు మాబేటి వి. ఆర్. కృష్ణారావు, ఎ. సత్యనారాయణ, ఎన్. అవి నారాయణ.

విశాఖ లయన్స్ క్లబ్

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 4- ఒకటవ తేదీన ఇక్కడి లయన్స్‌క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కింది వారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయారు;ప్రెసిడెంట్-డాక్టర్ కె. శ్రీనివాసులురెడ్డి, వైస్ - ప్రెసిడెంట్స్-శ్రీయుతులు పి.వి.జి రాజు, సి.ఎల్ మిట్టల్, కె.వి వెంకటాద్రి,సెక్రటరీ-శ్రీ ఎ.ఎస్ రాజు, జాయింట్ సెక్రటరీస్-శ్రీ డి. జెనర్జీ, శ్రీ సచ్చిదానందమూర్తి,ట్రెజరర్: శ్రీ ఎం.వి మోహన్‌దాస్, ట్రస్టీస్:డాక్టర్ టి ఆర్ శేషగిరిరావు, డైరెక్టర్స్:డాక్టర్ ఎస్. సుబ్బారెడ్డి శ్రీయుతులు టి.ఎస్.ఎన్. రాజు, ఎ. సుబ్బారావు, పి. సోమరాజు,ఎస్.గోపాలశాస్త్రి, వై. గురు రెడ్డి, డి.వి. సుబ్బారావు.

చేనేత కార్మికులకు వేజ్‌బోర్డ్ అవశ్యకత

26 వ తేదీ నుంచి రాష్ట్రంలో పరిశీలక సంఘం పర్యటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఏప్రిల్ 4 — చేనేత పరిశ్రమికులకు కనీస వేతనాలు నిర్ణయించడానికి వేతన నిర్ణయాక సంఘం నియమించవలసిన అవసరం పరిశీలించవలసినదిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక పరిశీలక సంఘాన్ని ఏర్పరచినది.

ఆంధ్రప్రదేశ్ చేనుగ్గల చైర్మన్ తెలియచేస్తున్న ప్రకారం ఆ పరిశీలక సంఘం ఆంధ్రప్రదేశ్‌లో ఈ కిందివిధంగాపర్యటించేయనున్నది: ఈ నెల 26 వ తేదీ హైదరాబాద్, 27వ తేదీ పోదంపల్లి, కొయ్యలగూడెం 29వ తేదీ విజయవాడ, 30వ తేదీ చీరాల, వేటపాలెం.

ఆ యా ప్రాంతాలలోని చేనేత పారిశ్రామికులు పరిశీలక సంఘం వారిని కలుసుకొని తమ అభిప్రాయాలు తెలియచేయ వలసినదిగా ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య నేడొక పత్రికా ప్రకటన గావించారు

గుంటూరు మునిసిపల్ రేట్‌పేయర్ల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 4 — గుంటూరు మునిసిపల్ రేట్‌పేయర్ల సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగినది. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గం ఎన్నికయినది. అధ్యక్షులు- శ్రీ అక్కినపల్లి లక్ష్మీనారాయణ.ఉపాధ్యక్షులు- శ్రీ గుడివాడ పుల్లారావు, డాక్టర్ రావిపూడి వెంకటనుబ్బారావు, శ్రీ తూనుగుంట్ల వెంకట్రావు, శ్రీ వి.ఎస్. ఆర్. మూర్తి, కార్యదర్శులు: శ్రీ ఎన్. ఎల్. నారాయణ, శ్రీ ఎం. బ్రహ్మానందరావు' కోశాధికారి:-డాక్టర్ వి. హనుమంతరావు.

ఆంధ్రప్రదేశ్ చెరకు సలహా సంఘం

రాష్ట్ర ప్రభుత్వంచే పునర్నిర్మాణం

హైదరాబాద్, ఏప్రిల్ 4 — ఆంధ్రప్రదేశ్ చెరకు సలహా సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ దిగువసభ్యులతో పునర్నిర్మించింది. ఈ సంఘం మూడు సంవత్సరాల పాటు అధికారంలో వుంటుంది.

చక్కెర ఫ్యాక్టరీల ప్రతినిధులు శ్రీయుతులు ఆర్. వి. జి. కె. రంగారావు (బొబ్బిలి), జి.సుదర్శనరాజు (పిటికొప్పాక). యస్. బి. పి. కె. సత్యనారాయణరావు (చెల్లూరు), యమ్. హరిశ్చంద్ర ప్రసాద్ (తణుకు) యమ్. సీతారామారావు, (వ్యయ్యూరు), కె రఘునాథరెడ్డి(చిత్తూరు), యస్. వి. పార్థసారథి (చక్కెర నగర్), చెరకు ఉత్పత్తిదారుల ప్రతినిధులు : శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, ఎం. వెంకటరాజు, వి. ముత్యాలరావు, పోలా రామారావు నాయుడు, లక్ష్మీచంద్‌షా, వి. రాజారెడ్డి, వి. చిరంజీవి.

ప్రభుత్వ ప్రతినిధులు:వ్యవసాయమంత్రి, పరిశ్రమల మంత్రి, సహకారశాఖ మంత్రి, వ్యవసాయ శాఖ డైరెక్టర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్, సహకార సంఘాల రిజిస్ట్రార్.

కుటుంబనియంత్రణ కార్యక్రమం

హైదరాబాద్ జిల్లాలో 164 ఆపరేషన్‌ల నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 4 — హైదరాబాద్ జిల్లాలో కుటుంబనియంత్రణ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరుగుతోంది.

వివిధ సంచారయూనిట్ సమితులలో గత మార్చి నెల 164 వేసెక్టమీ ఆపరేషన్లు జరిగాయి. సంచార వైద్యబృందం వైద్యాధికారి డాక్టర్ కృపాసాగరరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల సహాయంతో ఈ ఆపరేషన్‌లు నిర్వహించారు.

విశాఖపట్నంలో 50, ఇబ్రహీంపట్నంలో 45, చేవెళ్లలో 69 ఆపరేషన్‌లు జరిగాయి.

కొవ్వూరు

కొవ్వూరు, ఏప్రిల్ 4 — స్థానిక మావులేటి సోమరాజు సంస్కృతోన్నత పాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది. సభకు శ్రీ మానాప్రగడ శ్రీరాములు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు హరిహనుమత్శాస్త్రి అవంట రాధాకృష్ణమూర్తి, పేమూరి వెంకట్రామశాస్త్రి ప్రసంగించారు.

అటల పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు శ్రీ కె. వి. ఎన్. అప్పారావు బహుమతులు అందజేశారు. "శకుంతల" నాటక ప్రదర్శనం జరిగింది.

58 ముప్పిపాలిటీలకు రక్షిత నీటి సరఫరా పథకాలు

సిరిసిల్లలో జరిగిన సభలో మంత్రి చెన్నారెడ్డి వెల్లడి

కరీంనగర్, ఏప్రిల్ 4 — రాష్ట్రంలోని 58 ముప్పిపాలిటీలకు రక్షితనీటి సరఫరా పథకాన్ని దశల వారిగా అమలు జేయాలని ఒక ప్రతిపాదన కలదని రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి నిన్న ఇక్కడ వెల్లడించారు. ఈ పథకం అమలుకు అయిదు కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని, తెలంగాణా ప్రాంతీయ సంఘం ఆ ఖర్చును భరిస్తుందని ఆయన తెలియజేశారు.

సిరిసిల్ల పట్టణ రక్షిత నీటిసరఫరా పథకానికి శ్రీ చెన్నారెడ్డి నిన్న శంఖుస్థాపన చేస్తూ పైవిధంగా అన్నారు.

28 రక్షిత నీటి సరఫరా పథకాల సర్వే పని ఇప్పటికే పూర్తికూడా అయిందని ఆయన చెప్పారు. కరీంనగర్‌లో వ్యవసాయ కళాశాలను స్థాపించాలన్న విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ఆయన హామీనిచ్చారు.

శాసన సభ్యుడు శ్రీ హయగ్రీవాచారి సభకు అధ్యక్షత వహించారు.

వెనుకబడిన ఇతర తరగతుల జాబితా

ప్రకటించాలని ముఖ్య మంత్రికి శ్రీ జి. లచ్చన్న విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 4 — విద్యాసంస్థలలోను, ఉద్యోగాల లోను, స్కాలర్‌షిప్‌లు, సీట్ల రిజర్వేషన్ మొదలైన వాటి విషయంలో వెనుకబడిన తరగతుల వారికి గల అవకాశాలను వారు వినియోగించు కోవడానికి వీలుగా, వారి జాబితాను ప్రకటించ వలసిందిగా శాసన సభ్యులు, వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షులు శ్రీ జి. లచ్చన్న ఇతర స్వతంత్రపార్టీ నాయకులు మొన్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని అభ్యర్థించారు.

విజయవాడ,ఏప్రిల్ 4 — తాడేపల్లిగూడెం తాలూకా చింతలపాడు వాస్తవ్యులు శ్రీ సిద్ధవరపు రామజోగయ్య ద్వితీయ కుమార్తె సౌభాగ్యవతి సూర్యప్రభను, తాడేపల్లిగూడెం వాస్తవ్యులు డాక్టర్ కొలిచిన పర్వేశ్వరరావు ద్వితీయ పుత్రుడు చిరంజీవి సుబ్రహ్మణ్యంకు గతనెల 27వ తేదీ రాత్రి చిలకలపాడులో వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. పలువురు పెద్దలు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

ఆకాశవాణి

బుధవారం, ఏప్రిల్ 6
(శక 1888 చైత్ర 16)

విజయవాడ
357.1 మీ (840 కిలో సై)
ఉ॥ 6.30 వందేమాతరం, సుప్రభాతం, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 లలితసంగీతం, 7.30 సంగీతశిక్షణ, 7.45 గోటువాద్యం, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళాసమాజం, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 లలితసంగీతం, 6.05 వాద్యబృందం, 6.25 ప్రస్తుతాంశం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష, 7.25 ముఖ్యప్రకటనలు, 7.30 "మన ఆర్థిక ప్రణాళికలు పాదించిన ఫలితాలు-పరిశ్రమల రంగంలో", 7.40 ఈ మానవపాట, 7.45 లలితసంగీతం 8.00 నాటిక, 8.30 చిత్రతరంగిణి, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఫోకస్, 9.25 విరామసంగీతం, 9.45 స్మృతిసర్దిణి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ
495.4 మీ (740 కిలో సై)
ఉ॥ 6.30 వందేమాతరం, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 లలిత సంగీతం, 7.30 వాద్యసంగీతం, 7.45 గులాం జాఫర్ ఖాన్ : సారంగి, 8.39 పాకాల సావిత్రీదేవి. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళాసమాజం, 1.50 తెలుగులో వార్తలు, 2.20 గులాం జాఫర్‌ఖాన్ : సారంగి, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 లలిత సంగీతం, 5.50 వద్యవసనం, 6.25 ప్రస్తుతాంశం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష, 7.25 ముఖ్యప్రకటనలు, 7.30 చిత్రసీమ, 7.45 కాలచక్రం, 7.55 విరామ సంగీతం, 8.00 నాటిక, 8.30 సుగంధసంగీత్, 8.50 పార్లమెంటులో నేడు, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.45 జాఫర్‌ఖాన్ : సారంగి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, నేటి భావన, జన గణ మన; ప్రసారదమాప్తి.

హైదరాబాద్-బి
39.42 మీ (3955 కిలో సై)
ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె, 2.01 పాకాల సావిత్రీదేవి, 3.00 హైదరాబాద్ ఎ వలె, సా॥ 5.30 హైదరాబాద్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 9.15 ఫోకస్, 9.30- హైదరాబాద్

సింహళంనుంచి భారత తీరానికి శరణ :

శ్రీ మిహిర్ సేన్‌కు హస్తి రక్షణ కల్పన

నౌకాదళానికి చెందిన మూడు నౌకలను మరికొన్ని లాంచీలను పంపడానికి ఏర్పాట్లు

మండపం, ఏప్రిల్ 4—

ఇండియా, సింహళం దేశాలమధ్య హిందూమహాసముద్రాన్ని ఈదే ప్రయత్నంలో శ్రీ మిహిర్ సేన్‌కు తగురక్షణను కల్పించే నిమిత్తం కట్టుదిట్టమయిన ఏర్పాట్లను నౌకా దళాధికారులు చేస్తున్నారు శ్రీ మిహిర్ సేన్ రేపు ఉదయం సింహళంనుంచి తమ ప్రయత్నాన్ని ప్రారంభించనున్నట్టు ప్రకటించారు.

సింహళంలోని తలాయ్‌మన్నార్ నుంచి తమ ప్రయత్నాన్ని ప్రారంభించడానికి మిహిర్ సేన్ నేటి ఉదయం ఇక్కడ నుంచి ఐ. ఎన్. ఎస్. సుకన్య నౌకలో బయలుదేరి వెళ్ళారు.

నిర్ణీత కార్యక్రమం ప్రకారం సేన్ నిన్న ఆదివారంనాడు ఈత ప్రయత్నాన్ని ప్రారంభించవలసివుంది. కాని గొంతు నొప్పి మూలంగా వాయిదా వేశారు.

సముద్రంలో ఈదుతున్నప్పుడు సొరచేపలు మున్నగు సముద్ర జంతువుల బారి నుంచి మిహిర్ సేన్‌ను రక్షించే నిమిత్తం భారత నౌకాదళాధికారులు కట్టుదిట్టమయిన రక్షణ ఏర్పాట్లను చేస్తున్నారు.

తలాయ్‌మన్నార్‌లో లైట్‌హౌస్ దగ్గర నుంచి రేపు ఉదయం 5.30 గంటలకు మిహిర్ సేన్ తన ఈతను ప్రారంభిస్తారు. మొదటి ఆరు గంటలపాటు సముద్రంలో అలల తాకిడి [illegible] ఉండవచ్చునని భావిస్తున్నట్టు మిహిర్ సేన్ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించారు.

అయినప్పటికి ఇండియా తీరాన్ని చేరుకోవడానికి 15 గంటల కాలం కన్న ఎక్కువ పట్టదని అన్నారు.

ఏడు లాంచీలు, నాలుగు పడవలలో బోట్లు, ఐ ఎన్ ఎస్. శారద, ఐ. ఎన్. ఎస్. సుకన్య, ఐ. ఎన్. ఎస్. కొంకణ్ అను మూడు నౌకలు మిహిర్‌సేన్ వెంట ప్రయాణం చేయగలవని తెలుస్తున్నది.

ఈతలో బాగా నేర్పరిఅయిన కెప్టెన్ మార్టిన్ కూడా వేరే ఒక బోటులో మిహిర్ సేన్‌కు చేరువలో వుండగలరని తెలుస్తున్నది.

మిహిర్ సేన్ భార్య శ్రీమతి బెల్లా సేన్ కూడా వేరొక బోటులో వుంటారట సేన్ సోదరుడు కళ్యాణ్ సేన్ వెదురు గొట్టాల సాయంతో సేన్‌కు ఆహారాన్ని అందించే బాధ్యతను స్వీకరించారు.

ఒక అంబులెన్స్ బోటును కూడా సేన్ రక్షణ నిమిత్తం సిద్ధం చేశారు. సేన్‌కు ఎట్టి ప్రమాదం వాటిల్లినను వెంటనే మండపంలోని ఆసుపత్రికి సేన్‌ను తీసుకెళ్ళడానికి ఇందులో అన్ని ఏర్పాట్లను చేశారు.

సేన్ వెంట రక్షణకు వచ్చే బోట్ల లో తుపాకులను కూడా సిద్ధం చేశారు. సొరచేపలను, సముద్ర పాములను చంపడానికి అవి ఉపకరిస్తాయి. ఇంతేకాకుండా శ్రీ సేన్‌కు ఇష్టమయిన సంగీతాన్ని కూడా బోటుల నుంచి ప్రసారం చేస్తారు.

వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగ మంత్రి డీకన్స్ (ఎడమవైపు), రాయబారి చెస్టర్ బౌల్స్‌లతో ప్రధాని ఇందిరాగాంధి

—(రేడియో ఫోటో)

టెలివిజన్ యంత్రాల ఉత్పత్తి

కేంద్ర ప్రభుత్వం సంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4— ఇండియాలో టెలివిజన్ యంత్ర పరికరాలను ఉత్పత్తి చేయడానికి వివిధ దేశాలనుంచి ప్రతిపాదనలను కోరినట్టు నేడు లోకసభలో రక్షణోత్పత్తి శాఖమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ వెల్లడించారు.

కొన్ని ప్రతిపాదనలు అందినవని, అవి పరిశీలనలో కలవని శ్రీ థామస్ ప్రకటించారు.

ట్రాన్సిమిటర్లు, స్టూడియో పరికరాలు, కెమేరాలు, సంచార సాధనాలు దేశంలోనే తయారు చేయడం ప్రభుత్వోద్దేశమని మంత్రి వివరించారు.

మాస్కోలో చర్చలు

(1 వ పేజీ తరువాయి)

మొదలైన సమస్యలపై చర్చించామని చెప్పారు.

తాను ప్రస్తుతం ఇతర దేశాలలో పర్యటించినప్పుడు ఇండియాకు ఆర్థిక సహాయం చేసే సమస్యపైప్రత్యేకించి ఆ దేశాలనాయకులతో చర్చించలేదని, అనేక అంతర్జాతీయ విషయాలపై ప్రపంచనాయకులతో అభిప్రాయాలు పరస్పరం తెలుసుకొనడానికి ప్రయత్నించానని, ప్రధాని కోసిగిన్‌తో జరిపిన చర్చలుకూడా ఈ విధంగానే కొనసాగినవని ప్రధాని ఇందిర పేర్కొన్నారు.

వియత్నామ్‌లో యుద్ధాన్ని అంతమొందించడానికి ఈ సమయంలో పీంచేస్తే సముచితంగా వుంటుందని మీ అభిప్రాయం అని ఒక సోవియెట్ విలేకరి ప్రశ్నించారు.

శ్రీమతి ఇందిర సమాధానమిస్తూ వియత్నామ్ సమస్యకు తాను సూచించే పరిష్కారం యేదీ లేదని చెప్పడానికి చింతిస్తున్నానన్నారు. వియత్నామ్‌లో శాంతి నెలకొనాలని ఇండియా ఆతురత పడుతున్నదని శాంతి కృషికి తోడ్పడడానికి ఇండియా సుముఖంగా వున్నదని ప్రస్తుత పరిస్థితిలో ఎట్టిమార్గం తనకు కనిపించడంలేదని ఆమె చెప్పారు.

కాలంపరీక్షించిన ఇండియా సోవియెట్ యూనియన్‌ల మధ్య మైత్రి గురించి సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ మహాసభలో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించవలసిందని సోవియెట్ విలేకరి ప్రశ్నించగా సోవియెట్ పార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ బ్రెజ్నెవ్ తన ప్రకటనలో తెలిపిన అభిప్రాయంతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని, ఆయన ఇండో-సోవియెట్ సంబంధాలను నిర్మాణాత్మకంగా వర్ణించారని సోవియెట్ యూనియన్‌తో మైత్రిని పటిష్టం చేసుకొనడానికి ఇండియా సర్వవిధాలా కృషిచేయగలదని చెప్పారు.

శ్రీ కోసిగిన్ ఇండియా సందర్శనపై ప్రశ్నించగా ఈ విషయమైకూడా తమ సంభాషణలో చర్చిందామని కాని పర్యటన తేదీ నిర్ణయించబడలేదని ఆమె తెలిపారు.

తాష్కెంట్ సమావేశాన్ని పల్లవదం చేసిన శ్రీ కోసిగిన్‌కు ప్రధాని ఇందిర కృతజ్ఞతలు తెలిపారు.

ఇండియా, పాకిస్తాన్ నాయకులమధ్య సోవియెట్ మధ్యభాగంపై మరొక సమావేశం జరిగే అవకాశం కలదా అన్న ప్రశ్నకు, అట్టి సమావేశం జరగడం సాధ్యమేనని కాని ముందుగా ఇండియా, పాకిస్తాన్‌లు మంత్రుల స్థాయిలో అన్ని సమస్యలు తమంత తాముగా పరిష్కరించుకునే అవకాశమివ్వాలని ఆమె సమాధానం చెప్పారు.

పత్రికా గోష్ఠి జరిపిన అనంతరం శ్రీమతి ఇందిర భారతీయ విద్యార్థులను కలుసుకున్నారు.

నిన్న సోవియెట్ పత్రికలు భారత ప్రధాని ఇందిర మాస్కో ఆగమనం వార్తలను మొదటి పేజీలో ప్రముఖంగా ప్రచురించాయి.

హైద్రాబాద్ వ్యవసాయ సహకార సంఘం

"ఎపెక్స్ మార్కెటింగ్ సంఘం" పేరుతో పునరుద్ధరించబడుతున్నట్టు చెన్నారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 4—

పది సంవత్సరాలనాడు రద్దుచేయబడాలని నిర్ణయించబడిన హైదరాబాద్ వ్యవసాయ సహకారసంఘం ఇప్పుడు తిరిగి పునరుద్ధరించబడింది. తెలంగాణాలో ఇది ఎపెక్స్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సంఘంగా వ్యవహరిస్తుంది.

రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఒక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని తెలియజేశారు.

హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘపు ఆస్తుల విలువ పెరిగిందని, ఇప్పుడు అది తన ఋణాలను తీర్చగలిగే స్థితిలో వుందని డాక్టర్ చెన్నారెడ్డి తెలియజేశారు. హైదరాబాద్ పరిసరాలలో దీనికి 2,700 ఎకరాల భూమి వున్నదని, దాని విలువ ఇప్పుడు చాలా పెరిగిపోయిందని ఆయన అన్నారు.

ఈ సంస్థ ఇంతకుముందున్న హైదరాబాద్ రాష్ట్రంలో సహకార మార్కెటింగ్ రంగంలో అద్భుత కృషి చేసిందని ఆయన అన్నారు, రసాయనిక ఎరువుల సరఫరాలో, ట్రాక్టర్లు మొదలైన వ్యవసాయ పరికరాలు సరఫరా చేయడంలోను ఈ సంస్థ ప్రధాన పాత్ర వహించిందని ఆయన అన్నారు.

కాని పూర్వపు హైదరాబాద్ రాష్ట్రం విభజించబడడానికి ముందు దీని పరిస్థితి తగ్గుముఖం పట్టిందని, ఆంధ్రప్రదేశ్ ఏర్పడడంతో ఈ సంఘం తన వ్యాపారాన్ని కట్టిపెట్టిందని ఆయన అన్నారు. ప్రభుత్వం దాదాపు ఈ సంస్థను రద్దుచేయాలనే నిర్ణయానికి వచ్చిందని, దానికున్న అప్పులను అమ్మి అప్పులను తీర్చాలని అనుకున్నదని డాక్టర్ చెన్నారెడ్డి తెలియజేశారు. అయితే అప్పుడు ధరలు చాలా తక్కువగా ఉండడం మూలాన మంచిరోజులు రావచ్చునే ఆశతో దీని ఆస్తులను అమ్మడం జరగలేదని ఆయన అన్నారు.

మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలు కూడా ఈ సంస్థ ఆస్తి, అప్పులలో తమ షేర్లు ఉంచుకోడానికి అంగీకరించాయని ఆయన అన్నారు.

ఈ సహకార సంస్థను పునరుద్ధరించే విషయానికి సంబంధించి తాము సహకార శాఖామంత్రితోను, కోఆపరేటివ్ రిజిస్ట్రార్‌తోను సంప్రతించినట్టు డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. వారుకూడా దీనిని రద్దుచేయడానికి అంగీకరించలేదని పైగా దీనిని పునరుద్ధరించి, తెలంగాణా రైతులకు ఇంతకుముందుచేసిన పద్ధతిలో సమర్థవంతంగా సేవ చేయగలదని వారు అభిప్రాయం వెలిబుచ్చారని ఆయన అన్నారు.

జార్జి ఫెర్నాండెజ్ పేరుతో వచ్చిన టెలిగ్రామ్

లోకసభ హక్కుల సంఘానికి నివేదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4— మార్చి 30వ తేదీన లోకసభలో జరిగిన సంఘటనలపై చర్చకు లోకసభ రహస్య సమావేశం జరగాలని కొందరు సభ్యులు సూచించడంలో అంతర్యాన్ని ప్రశ్నిస్తు హింద్‌పజ్దూర్ పంచాయతీ అధ్యక్షుడు జార్జిఫెర్నాండెస్ స్పీకర్‌కు పంపినట్టు ఆరోపించబడుతున్న టెలిగ్రాంను స్పీకర్ శ్రీ హుకుంసింగ్ నేడు సభా హక్కుల సంఘానికి నివేదించారు.

ఇలాంటి టెలిగ్రాంలే శ్రీ హెచ్. సి. హెడాకు, మరి ఇద్దరు సభ్యులకు పంపబడ్డాయి.

శ్రీ హెడా ప్రతిపాదించిన తీర్మానాన్ని పురస్కరించుకుని స్పీకర్ దానిని సభా హక్కుల సంఘానికి నివేదించారు.

కాశ్మీర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ

జమ్మూలో త్వరలో సమావేశం ఏర్పాటు

శ్రీనగర్, ఏప్రిల్ 4— పార్టీలో క్రమశిక్షణారాహిత్యానికి సంబంధించిన కేసుల విషయం చూడడానికి ఒక యంత్రాంగాన్ని నెలకొల్పే విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ త్వరలో జమ్మూలో సమావేశం కానున్నది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఇటీవల పంపిన సర్క్యులర్ననుసరించి ఈ చర్య తీసుకోవడమైనది.

మ్యూజియం లకేంద్ర సలహాసంఘం

పునర్నిర్మాణం చేయడానికి కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4— మ్యూజియంల కేంద్ర సలహా సంస్థను పునర్నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది.

విద్యాశాఖలోని మ్యూజియంలకు సంబంధించిన కార్యదర్శి ఎస్. - ఆర్ పి యోగి చైర్మన్‌గా వ్యవహరిస్తాడు. బోర్డు సభ్యులు నుంచి వైస్ - చైర్మన్‌ను ఎన్నుకోవడం జరుగుతుంది.

సంయుక్త కార్యదర్శి కాక నలుగురు సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. దేశం అంతటాగల మ్యూజియంలు నామినేట్ చేసిన సభ్యులు కూడా ఉంటారు.

మ్యూజియంల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఈ సంఘం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇస్తుంది

సభ్యుల పదవీకాలం నలుగురు సంవత్సరాలు.

విజాం సుగర్ ఫ్యాక్టరీ కార్మిక వివాదం

పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 4—చక్కెరనగర్, నిజాంసుగర్ ఫ్యాక్టరీయజమానులకు, కార్మికులకు మధ్య చెలరేగిన వివాదాన్ని పరిష్కరించడానికి హైదరాబాద్ పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించడం జరిగింది.

ఈ క్రింది కార్మికుల కోర్కెలు సమంజసమైనవలోనేవో పరిశీలించి, ఐనచో ఎటువంటి సహాయానికి వారు అర్హులో ఈ ట్రిబ్యునల్ చర్చించ వలసి వుంటుంది.

ప్లాంటేషన్ సిబ్బంది గ్రేడ్‌లను సవరించడం, ట్రాక్టర్ డిపార్టుమెంటులో పనిచేసే సీజనల్ ఆయిల్ మెన్‌కు అదనపు అలవెన్సులు, సి. టి. ఎస్. డిపార్టుమెంటు నుంచి శ్రీయుతులు లాల్ మెహద్ అంతర్యు వసంతరావులను తిరిగి పనిలోకి తీసికొనుట, మురికి ప్రదేశాలలో పనిచేసే వారికి అలవెన్సులు చెల్లించుట ఫ్యాక్టరీలలో పనిచేసే నౌకర్ల జీతపు స్కేళ్ళను పునః పరిశీలించుట.

సహకారబ్యాంకులకు ప్రభుత్వ సంస్థల నిధులు

పెట్టుబడిపెట్టే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు మంత్రి శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 4—

పంచాయతీరాజ్ సంస్థలు, విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలకు సంబంధించిన నిధులను కోఆపరేటివ్ బ్యాంకులలో పెట్టుబడి పెట్టే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నట్టుగా ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నిన్న రాత్రి ఇక్కడ వెల్లడించారు.

చౌటప్పల్‌లో వున్న భువనగిరి సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకి నిర్వహించిన సదస్సులో మంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ, సహకార రంగంలో నియుక్తులయిన అనధికారులలో వ్యాపారపరళి కొరవడినదని, వారు వ్యాపార పరళిని పెంపొందించుకొనలేని పక్షంలో సహకారోద్యమం అభివృద్ధిచెందజాలదని ఆయన హెచ్చరించారు.

సహకారోద్యమంలో తమకు పూర్తి విశ్వాసం వున్నప్పటికి, ప్రస్తుతం సహకార సంఘాల నిర్వహణ విధానాన్ని పరిశీలిస్తే తమకా విశ్వాసం సన్నగిల్లుతున్నదని మంత్రి శ్రీ చెన్నారెడ్డి అన్నారు. సహకార సంస్థలను సక్రమ పథంలో నిర్వహించడానికి అవసరమయిన సాధన సంపత్తిని కోపరేటర్లు సమకూర్చుకోవాలని ఆయన సూచించారు.

రైతులదగ్గరనుంచి కోఆపరేటివ్ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్లు చాలా ఎక్కువేనన్న తమఅభిప్రాయాన్ని ఆర్థిక మంత్రి పునరుద్ఘాటించారు. వ్యాపార పద్ధతిలో సహకార బ్యాంకులను నిర్వహించే పక్షంలో, వడ్డీ రేటును తగ్గించగలరన్న ఆశాభావాన్ని శ్రీ చెన్నారెడ్డి వ్యక్తంచేశారు.

పంచాయతీ రాజ్ సంస్థల నిర్వహణ కూడా అంతంతమాత్రంగానే వున్నదని అన్నారు. సహకార సంస్థలు, పంచాయతీ రాజ్ సంస్థల నిర్వహణలో పెక్కుమార్పులు తీసుకురావాల్సి అవసరమయినప్పటికి, ఆయారంగాలలో నియుక్తులయిన అనధికారుల సహకారం లేనిదే అది సాధ్యం కాని పని అని ఆయన పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ సంస్థలు, సహకార సంస్థలు రాజకీయాలకు బహు దూరంలో వుండాలని, లేని పక్షంలో ప్రజల సమస్యలను సక్రమంగా పరిష్కరించడం సాధ్యం కాదని అన్నారు.

మహారాష్ట్రలో కోఆపరేటివ్ బ్యాంకులలో తలసరి డిపాజిట్ 74 రూపాలయితే, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రూపాయలు మాత్రమేనని ఆయన అసంతృప్తిని ప్రకటించారు. కావున కోఆపరేటివ్ బ్యాంకులలో డిపాజిట్లను పెంచడానికి కోఆపరేటర్లు గట్టి కృషి చేయాలని మంత్రి శ్రీ చెన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థలు, తదితర సంస్థలు ముందుకువచ్చి కోఆపరేటివ్ బ్యాంకులలో తమనిధులను పెట్టుబడిపెట్టాలని ప్రభుత్వం వాంఛిస్తున్నదని అన్నారు. ఈ విధంగా నిధులను సేకరించినపక్షంలో కోఆపరేటివ్ బ్యాంకుల ఆర్థికస్థితి మెరుగుపడుతుందని, తద్వారా రిజర్వుబ్యాంకునుంచి కోఆపరేటివ్ బ్యాంకులు అధిక సహాయాన్ని పొందగలవని ఆయన వివరించారు.

సహకార రంగంలో నియుక్తులయిన అనధికారులకు, తదితర సిబ్బందికి సక్రమమయిన శిక్షణనివ్వవలసిన అవశ్యకతను గురించి మంత్రి శ్రీ చెన్నారెడ్డి స్పష్టం చేశారు.

కోఆరేటర్లు ప్రభుత్వ సహాయంపై ఎక్కువగా ఆధారపడకుండా, సంస్థలకు స్వయం సమృద్ధిని సాధించాలని అన్నారు.

ప్రజల నుంచి పెట్టుబడులను సేకరించడంద్వారా ఇది సాధ్యపడగలదని ఆయన వివరించారు.

ప్రసంగంలో మంత్రి శ్రీ చెన్నారెడ్డికి భువనగిరి సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ మొహమ్మద్ అలిముద్దీన్ స్వాగతం చెప్పారు. సమితి అధ్యక్షుడు శ్రీ టి. లక్ష్మారెడ్డి కూడా ప్రసంగించారు.

నల్గొండ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ కె. వెంకట్రామరావు, గ్రామీణ పరిశ్రమల పథకం చైర్మన్ శ్రీ టి. వి. నారాయణ, జనసంఘం నాయకులు సభ్యుడు శ్రీ వి. హెచ్. శంకరరావు ప్రభృతులు సదస్సుకు హాజరయ్యారు.

తాండవ ఆనకట్ట ఎత్తు పెంచరాదని విజ్ఞప్తి

నాలుగు గ్రామాలు మునిగిపోగలవని వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) విశాఖపట్నం, ఏప్రిల్ 4—

తాండవ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రాంతంలో నివసించే 2,000 మందికి పైగా ప్రజలు ఆనకట్ట ఎత్తును పది అడుగులకు పెంచాలనే ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారు.

మొదట్లో తాండవనది మీద నిర్మించబడిన ఈ ఆనకట్ట నీటి పాడుదలను సుస్థిరం చేయడానికి ఉద్దేశింపబడింది. కాని అయిదవ ఉక్కుకర్మాగారం నిర్మించాలనే యోచనవచ్చి నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ కర్మాగారానికి కావలసిన నీటి అవసరాలను తీర్చడానికి అంగీకరించింది. అందుకు ఈ ఆనకట్ట ఎత్తును లేదా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి నిర్ణయించింది. కొంత కాలంగా ఈ విషయానికి సంబంధించిన పని కూడా సాగిపోతున్నది.

దీని ఫలితంగా నాలుగు గ్రామాలు మునిగిపోనున్నాయి. ఈ గ్రామాల్లోప్రజలు ఇప్పుడు ఈ ఆనకట్ట ఎత్తు పెంచడాన్ని వ్యతిరేకిస్తున్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ అబిద్ హుస్సేన్ ఇటీవల ఈ ప్రాంతాన్ని సందర్శించారు ఈ ప్రాజెక్టువల్ల కలుగబోయే లాభాలను గురించి ఆయన గ్రామస్థులకు విపులంగా చెప్పారు.

హిందీలో సంతకాలు లేని దరఖాస్తులు

అధికారులు తోసిపుచ్చుతున్నట్టు లోకసభలో ఫిర్యాదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4— హిందీలో సంతకాలు చేయలేదన్న కారణంగా ఉద్యోగాలకు పెట్టుకొన్న దరఖాస్తులు నిరాకరించబడుతున్నవని తమకు వార్తలు అందినట్టు ఇద్దరు ప్రతిపక్షసభ్యులు నేడు లోకసభలో ఫిర్యాదుచేశారు.

జనసంఘ సభ్యుడు శ్రీ ఆర్. ఎస్. బదేమాట్లాడుతూ ఇంగ్లీషులో దరఖాస్తులు వ్రాయబడినవన్న కారణంగా రైల్వే పర్సోనల్ కమిషన్ వాటిని ఆమోదించలేదన్నారు.

ఆ కేసులను ప్రభుత్వం దృష్టికి తెస్తే పరిశీలన జరపగలమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

ఆహారధాన్యాల విధానం

వ్యక్తులు, సంస్థల అభిప్రాయాలు పంపవలసిందిగా సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—ఆహార ధాన్యాల విధానాల పరిశీలక సంఘంవారు వెల్లడించిన పరిశీలనాంశాలపై వ్యక్తులు, సంస్థలు తమ అభిప్రాయాలను కృషిభవన్, రూమ్ నెం. 348, రాజేంద్రప్రసాద్ రోడ్డు, న్యూఢిల్లీ-1కి పంప వలసిందిగా కోరారు.

శ్రీ బి. వెంకటప్పయ్య అధ్యక్షతను ఈ సంఘాన్ని ఇటీవల ఏర్పాటు చేశారు. దేశంలో ఆహారధాన్యాల సేకరణ, పంపిణీ, రవాణాలకు సంబంధించిన విధానాలను సిఫారసు చేయడానికి ఈ ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ ఆలవాటి వెంకట్రామయ్య మెమోరియల్

నాటక, నాట్య నీకపాత్రాభినయ పోటీలు. మే 11 నుండి 15 వరకు యర్లపల్లిలో శ్రీ [illegible] గారి [illegible] జరుగును.

ప్రవేశపత్రములు చేరుటకు ఆఖరు తేదీ 15-4-66. ప్రాథమిక పరిశీలన ప్రారంభము 20-4-66

వివరములకు : కార్యదర్శి, యర్లపల్లి (P O) Via తెనాలి R M S





ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు : పెపర్ వినోద్ అండ్ కంపెనీ, 16/8/521-24, జవహర్‌లాల్‌నెహ్రూ రోడ్, (మహబూబ్‌గంజ్), పోస్టు బాక్సు 148, హైదరాబాద్-1

ధరవరలు

విజయవాడ, ఏప్రిల్ 4—

బులియన్ మార్కెట్

బంగారం 1 కిలోగ్రాము	356.00
,, 10 గ్రాములు	3.60

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	కొత్తవి	270.00
	పాతవి	325.00
పాలకొల్లులో	కొత్తవి	250.00
	పాతవి	300.00
అమలాపురం	పాతవి	290.00
	కొత్తవి	230.00

బియ్యం ధరలు

సంబడ్డ (కిలో) 100 కిలోగ్రా	76.02
అక్కుపట్టు	63.45

అపరాలు

కందులు	కొత్తవి 100 కిలోగ్రా	76.00
మినుములు	కొత్తవి	76.00
పెసలు	కొత్తవి	89.00
పెసలు	పాతవి	88.00
శనగలు		121.11
వేరుశనగకాయ		128.26
వేరుశనగగింజ		370.40
వేరుశనగపప్పు		185.00

మద్రాసు మార్కెట్

ఓపెనింగ్

మద్రాస్, ఏప్రిల్ 4—

వేరుశనగగింజ	375.00
ఆముదం నూనె	285.00
వేరుశనగపప్పు	138.00
వేరుశనగపిండి	40.00

బారాబతి రాఫిల్

"సమ్మర్ షవర్స్, 1966"

చందాదార్లకు, సేకరించువారికి

2 బి సిరీస్‌నుంచి టిక్కెట్లు కావాలని చందాదార్లవద్దనుంచి, సేకరించువారి (అమ్ముకాడు) వద్దనుంచి మాకు ఎన్నో వుత్తరాలు అందుతున్నాయి. ఆ సిరీస్‌లో అచ్చుతప్పులు వుండడంచేత, "సమ్మర్ షవర్స్—1966" (5—6—1966 నుండి జరుగును.) మా రాఫిల్ సిరీస్ 2 బి టిక్కెట్ బుక్‌ను అమ్మకానికి ఇవ్వలేకపోతున్నామని తెలియజేయడానికి విచారిస్తున్నాము.

గౌరవ కార్యదర్శి,

బారాబతి రాఫిల్ కమిటీ, కటక్-5

టెలిగ్రామ్స్: కాకినాడ, విజయనగరం "సర్వారాయ"

టెలిఫోన్స్: కాకినాడ 200, విజయనగరం 369

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీసు: బీచ్ రోడ్డు, కాకినాడ.

అనుమతిపొందిన మూలధనం: Rs. 1,00,00,000/-

చెల్లించిన మూలధనం: Rs. 36,07,960/-

అధునాతన యంత్రాలతో అమర్చబడినది మరియు మేలిరకం నంబరు నూలు వాడకానికి వీలుగా రూపొందించబడినది.

కాకినాడలో లైసెన్సు పొందిన కదుళ్ళు: 28,092

విజయనగరంవద్ద లైసెన్సు పొందిన కదుళ్ళు: 25,000

తయారుచేయుచున్న నూలు నంబర్లు:

NF 2, NF 17, NF 22, NF 34, NF 38, NF 42, NF 50, NF 52, NF 68.

మేలిరకం నూలుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చేనేత మగ్గాల అవసరాలను తీరుస్తున్న సుప్రసిద్ధ సంస్థ.



డైరెక్టర్ల బోర్డు:

శ్రీ బిక్కిన వెంకటరత్నము (చైర్మన్)
శ్రీ జి. ఆర్. గోవిందరాజులునాయుడు
శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు
శ్రీ వట్టికూటి పట్టాభిరామన్న
శ్రీ ఎస్. బి. పి. వి. చలపతిరావు
శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు
శ్రీ ఎస్. బి. పి. వి. రామమోహనరావు
శ్రీ చందలాడ వీరభద్రరావు
శ్రీ మద్ది సుదర్శనం (I. F. C. Nominee)
శ్రీ ఎ. అప్పన్నదొర M. L. C.

మేనేజింగ్ ఏజంట్లు:

ది సర్వారాయ ఏజన్సీస్ (ప్రై) లిమిటెడ్
కాకినాడ

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-2. Editor: Narla Venkateswara Rao.